

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 03-02-2026 పేజీలు : 16

# అర్జీల పట్ల జిఆర్ఏలు భాధ్యతాయుతంగా స్పందించాలి



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. .

కడప, ఫిబ్రవరి 2 :( విజన్ ఆంధ్ర) అర్జీదారులు, ఫిర్యాదుదారుల సమస్యలపై జిఆర్ఏ (గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ), అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం లో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు కూడా అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.. ఈ సందర్భంగా హాజరైన అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు.ప్రభుత్వ ఆశయానికి కట్టుబడి ప్రతి శాఖ జిల్లా అధికారితో పాటు ఆయా శాఖల మండల స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

9 పేజీలో...

# గ్రామాల్లో ఇష్టారాజ్యంగా ఉపాధి హామీ పనులు

16 వ విడత సామాజిక తనిఖీల్లో నిజాలు బట్టబయలు........

7 పేజీలో...

# దుండిగల్‌లో వృద్ధ మహిళ హత్య...

ఇంట్లోనే సోఫాపై మృతదేహం

ఒంటరిగా నివాసం ఉంటున్న 75 ఏళ్ల మహిళపై

అనుమానాస్పద దాడి

14 పేజీలో...

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు

# దరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి నుశిత

గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి నుశిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జోగుళాంబ గద్వాల జిల్లాలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తులను మార్చ్,31 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన విద్యార్థిని/విద్యార్థులు http://www.epass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా,సంబంధిత ధృవపత్రాలతో కలిసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేయనైనదని అన్నారు.ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు అందరూ వినియోగించుకోవలసిందిగా కోరడమైనదని తెలియజేశారు.

# తప్పు చేస్తే విచారణ ఎదుర్కోవాల్సిందే...!

- అధికారంలో ఉండగా ఉద్యమకారులు గుర్తు రాలేదా?
- జాతిపిత అంటే ఆస్తులు కొల్లగొట్టేవారు కాదు
- జాతి కోసం సర్వం త్యాగం చేసినవారు
- తెలంగాణ కోసం రావి నారాయణ రెడ్డ సర్వం కోల్పోయారు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అవార్డు దక్కడం సముచితం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తప్పు చేస్తే ఎంతటి వారైనా విచారణ ఎదుర్కోక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రావినారాయణ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి పురస్కారాన్ని ప్రదానం చేశారు. తెలంగాణ కోసం సర్వం కోల్పోయిన మహనీయుడు రావి నారాయణ రెడ్డి అని సీఎం గుర్తు చేశారు. ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారని, ఉద్యమకారులమని వాళ్లే చెప్పుకుంటున్నారని





విమర్శించారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అని అంటున్నారని, తెలంగాణ సమాజానికి అవమానం జరిగిందని ప్రచారం చేస్తున్నారని సీఎం ఎద్దేవా చేశారు.

8 పేజీలో...

# విజన్ ఆంధ్ర ఎఫెక్ట్

## కథనానికి కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు

మెట్ పల్లి/ ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 02 ( విజన్ ఆంధ్ర ) : “మండలంలో అధికారులు మారిన క్రమ పట్టికలో పేర్లు, నెంబర్లు మారేదెప్పుడో..??” “అధికారుల నిర్లక్ష్యం – ప్రజలకు అయోమయం..!!” అనే వార్త కథనం “విజన్ ఆంధ్ర” దినపత్రికలో ప్రచురణ కావడంతో కథనానికి కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించిన జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో... ఇబ్రహీంపట్నం మండల అధికారులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న క్రమ పట్టికలో నమోదు చేయబడిన పలువురు అధికారులు కొన్ని నెలల క్రితం బదిలీలు జరిగి వెళ్ళిపోవడం, ఆయా స్థానాల్లో బదిలీల పై వచ్చిన పలు శాఖల





మండలంలో అధికారులు మారిన క్రమ పట్టికలో పేర్లు, నెంబర్లు మారేదెప్పుడో..?

అధికారుల నిర్లక్ష్యం

– ప్రజలకు అయోమయం..!!

విజన్ ఆంధ్ర 31 Jan 2026 - Page 1

అధికారుల పేర్లు, నెంబర్లను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా క్రమపట్టికలో సరైనవి నమోదు చేయించడం జరిగిందని మండల అధికారులు తెలిపారు. ఇందుకు కృషి చేసిన “విజన్ ఆంధ్ర” దినపత్రికకు, సంబంధిత అధికారులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచ్ కు సమ్మె నోటీస్ అందజేసిన పారిశుద్ధ కార్మికులు



గంభీరావుపేట ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున పంచాయతీ పారిశుద్ధ సిబ్బంది సిఐటియు ఆధ్వర్యంలో దేశంలో 12వ తేదీన సమ్మె చేస్తున్నామని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ , ఉప సర్పంచ్ లెక్క రెడ్డి కమలాకర్ రెడ్డి లకు పారిశుద్ధ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ, కార్మికకర్త కా పనిచేస్తే కార్మికుల జీవితాలతో చదరంగ మాడుతున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కార్మికులు కట్టు బానిసలుగా మారుస్తున్నారని సంఘం పెట్టుకునే విధానం లేకుండా నాలుగు లేబర్ కోడ్ విభజించి చట్టాలన్ని రద్దుచేసి 1996 పోరాడి తెచ్చిన చట్టాలను ఆ చట్టాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ఈ నెల ఫిబ్రవరి 12 రోజున దేశవ్యాప్త సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఈ సమ్మెకు అందరూ మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, రవి,సకులవ్వ, తో పాటు పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం...



బోధన్ ఫిబ్రవరి02 (విజన్ ఆంధ్ర) : సాంఘీక శాస్త్రం ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరైన బోధన్ మండలం పంటఖుర్దు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మేకల అక్షయ ప్రథమ బహుమతి తో పాటు 2500 నగదు అందుకుంది. పెంటకలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గడ్డం సింధు రెండవ బహుమతి తో పాటు 2000రూపాయలు నగదు అందుకుంది. సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ల చేతుల విద్యార్థినిలకు నగదు పురస్కారం, సర్టిఫికెట్లు అందించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండలం సోషల్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, సంఘ బాధ్యులు శివయ్య, నెమలి సంజీవ్ కుమార్, సాయం రాజన్న, శంకర్ లు పాల్గొన్నారు.

# రాజకీయం కోసం కన్న కూతురి హత్య...

బోధన్, ఫిబ్రవరి02 (విజన్ ఆంధ్ర) : రాజకీయం కోసం కన్న కూతురిని హత్య చేశాడు ఓ కసాయి తండ్రి. గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేసేందుకు నిబంధనలకు అడ్డుగా ఉందని కన్న కూతురునే చంపేసిన ఘటన ఎడపల్లి మండలం ఏఆర్పి క్యాంపు గ్రామంలో చోటుచేసుకున్న కేసును ఎడపల్లి పోలీసులు చేదించారు. ఈ సందర్భంగా సోమవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో సీపీ సాయి చైతన్య విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఏఆర్పీ క్యాంపు శివారులోని నిజాంసాగర్ కెనాల్ లో ఇటీవల ఓ బాలిక మృతదేహం లభ్యమైంది. స్థానికులతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా బాలిక మహారాష్ట్రలోని ముఖేడ్ గ్రామానికి చెందిన ప్రాచి(6) గా గుర్తించి, కన్న తండ్రి కొండమంగలే పాండురంగా కూతుర్ని కెనాల్



లో తోసివేసి హతమార్చినట్లుగా తేల్చారు. కసాయి తండ్రిని, సహకరించిన షిండే గణేష్ లను రిమాండ్ కు తరలించారు. ఇట్టి కేసును చాక చక్యంగా చేదించినందుకు బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ ముత్యాల రమ, రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్, ఏఎస్ఐ బాబురావు, పీసీ లు సుధీర్, శ్రీకాంత్ లను సీపీ అభినందించారు.

## సిద్దిపేట జిల్లా టీజేయు ప్రధాన కార్యదర్శిగా తూర్పింటి శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

ములుగు, 2 ఫిబ్రవరి 2026 విజన్ ఆంధ్ర : తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా తూర్పింటి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల నిర్వహించిన టీజేయు జిల్లా స్థాయి సమావేశంలో ఈ నియామకం జరిగింది.
ఈ సమావేశానికి టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి హాజరై, వారి సమక్షంలో శ్రీనివాస్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు.
ఈ సందర్భంగా తూర్పింటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీజేయు



యూనియన్ ను సిద్దిపేట జిల్లాలో మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో టీజేయు నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్‌ను అభినందించారు. తనకు సహకరించిన జిల్లా బృందానికి, గజ్వేల్ బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు బోనస్ అమౌంట్ ఇవ్వాలి

### అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణ వినతిపత్రం అందజేసిన

### బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఎస్, రాజు

### సల్కపురం మాజీ సర్పంచ్ ఆంజినేయులు

గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల్ జిల్లా దరూర్ మండలం దోర్నాల గ్రామనికి చెందిన రైతులు దాదాపు 179 మంది నవంబర్ పదిహేను వ తారీఖున ఐకేపీ. సెంటర్ ద్వారా అమ్మడం జరిగింది. వీరిలో దాదాపుగా 156 మంది రైతులకు బోనస్ అమౌంట్ వచ్చినవి, మిగితా 23 మంది రైతులకు బోనస్ అమౌంట్ రాకపోవడం వలన సోమవారం అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎంతో కష్టపడి వడ్లు పండించి ఐకేపీ. ద్వారా ప్రభుత్వానికి అమ్మితే ఇంతవరకు రైతులకు బోనస్ అమౌంట్ పడకపోవడం చాలా దారుణం అని బండారి ఎస్ రాజు,



సల్కపురం ఆంజినేయులు కలెక్టర్ కి వివరించారు. తక్షణమే రైతులకు బోనస్ అమౌంట్ పడేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ కి డిసిసి ఓ. కి సూచించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేసిన 48 గంటలలో బోనస్ అమౌంట్ ఇస్తామని చెప్పి రైతులుని ఈ విధంగా మోసం చెయ్యడం ఏమి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
ఈ కార్యక్రమం లో రైతులు రమేష్, నరసిములు, నారాయణ, మునిస్వామి, గోపన్న తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల కడుపులు కొట్టిన మోసపూరిత కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలి

### పేర్ల నాగయ్య, సి.పి.ఐ.(ఎం-ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి

తుంగతుర్తి, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర) : సబ్బండ వర్గాల ప్రజల కడుపులు కొట్టిన మోసపూరిత కేంద్ర బడ్జెట్‌ను ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకించాలని సి.పి.ఐ.(ఎం-ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య పిలుపునిచ్చారు. ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ పేదలపై భారంగా, బడా బాబులకే లాభపడే విధంగా ఉందని విమర్శించారు. దేశాభివృద్ధికి కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలను నిర్వీర్యం చేసేలా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని ఆరోపించారు.విద్యారంగానికి గతంలో కేటాయించిన రూ.1,28,650 కోట్లకు బదులుగా కేవలం రూ.1,21,949 కోట్లే కేటాయించడం పేదలకు విద్యను దూరం చేయడమేనని అన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వైద్య రంగానికి రూ.98,311 కోట్ల నుంచి రూ.94,650 కోట్లకు నిధులు తగ్గించడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యంపై ఉన్న నిర్లక్ష్యం స్పష్టమవుతోందని విమర్శించారు.ఆరు కాలాలు కష్టపడి దేశానికి అన్నం పెడుతున్న రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, వ్యవసాయం




మరియు అనుబంధ రంగాలకు కేటాయింపులు రూ.1,58,838 కోట్ల నుంచి రూ.1,21,949 కోట్లకు తగ్గించడాన్ని అన్నదాతపై దాడిగా పరిగణించాలన్నారు.బడ్జెట్‌కు ముందు గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పని కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు కేవలం రూ.95 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఈ నిధులు ప్రస్తుత బకాయిలకే సరిపోతాయని, ప్రతి కుటుంబానికి 125 రోజుల పని కల్పించాలంటే కనీసం రూ.3 లక్షల కోట్లు అవసరమని స్పష్టం చేశారు. ఇంత తక్కువ నిధులతో సరిపెట్టుకోవాలని చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు.
అదేవిధంగా సాంఘిక సంక్షేమం, గృహ వసతులు, గ్రామీణ మంచినీటి సౌకర్యాలు తదితర ప్రజా అవసరాలకు తగిన నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. శ్రమ చేసే వర్గాలకు నిధులు తగ్గించి, శ్రమను చేయించుకునే వర్గాలకు లాభాలు చేకూర్చడం అన్యాయమని పేర్కొన్నారు.ఈ మోసపూరిత కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సబ్బండ వర్గాల ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేరుపల లక్ష్మన్న, టి.యు.సి జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నరసయ్య, జిల్లా కమిటీ సభ్యుడు మామిడి సుధాకర్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల రమణారెడ్డి నియామకం



నెల్లూరు, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) అఖిలభారత రెడ్డి సంఘం నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణంలోని హరినాధపురం కు చెందిన చల్లా రమణారెడ్డి ని రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తన నివాస గృహంలో నియామక పత్రం అందించామని రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో అఖిలభారత రెడ్డి సంఘాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయుటకు కృషి చేయాలని అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో నియోజకవర్గ అధ్యక్షులను నియమించి వారి ద్వారా అఖిల భారత రెడ్డి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు జిల్లాలో అఖిలభారత రెడ్డి సంఘాన్ని బలోపేతం చేస్తానని, నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శకుంతలా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగెండ్ల వెంకటసుబ్బారెడ్డి,నెల్లూరు జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, పెంచల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో మిత్రుడు జాన్ మోసెస్ పాల్గొన్నారు

# నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

## -బుచేష్ యాదవ్



నర్సాపూర్ 2 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో సోమవారం నాడు నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని గట్టిగా ముందుకొచ్చిన బుచేస్ యాదవ్ మాట్లాడుతూ అక్క చెల్లెలు అన్నదమ్ములు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 13వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా 13వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్. వాయిస్ టుడే నర్సాపూర్

రానున్న 11వ తేదీ జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు అక్క చెల్లెలు అన్నదమ్ములు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే 13వ వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ అన్నారు ఆదివారం నాడు 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బుచ్చేసి యాదవ్ మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతోగడపగడపకు తిరుగుతూ ప్రతి ఓటర్లు కలుసుకొని బిజెపి పార్టీ 11 తారీఖు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ ప్రతి వీధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు ప్రతి కుటుంబానికి సాధ్యమైనంత సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. 13వ వార్డు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తానని ఆయన తెలిపారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహాయంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 13 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ తెలిపారు

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన.... సరితమ్మ

మల్దకల్,ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర); ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామం మాజీ సింగల్ విండో డైరెక్టర్ యుగంధర్ రెడ్డి గారు అనారోగ్యంతో మృతి చెందాడు.. ఈ విషయం తెలుసుకున్న. – జెడ్పీ మాజీ చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య గారు.వారి పార్థివా దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట..ఎల్కూర్ సర్పంచ్ వినోద్, ఉప సర్పంచ్ తిమప్ప, నర్సింహులు, శిరీష రాజశేఖర్ రెడ్డి పెద్దపల్లి సర్పంచ్, పెదొడ్డి సర్పంచ్ రామకృష్ణ,బోరుబండి వీరన్న, చంద్రశేఖర్ అయ్యా, అయ్యప్ప, లక్ష్మణ్ మరియు ఎల్కూర్ గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.



# కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**-35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలి.**

**-పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలి.**

**-రికార్డు మెజారిటీ తో 31వ వార్డు కౌన్సిలర్ కుసుమ బాబు ను గెలిపించాలి.**

**- మంత్రి ఉత్తమ్ సహాకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా.**

**-35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలీ.**

**-31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే పద్మావతి.**



కోదాడ, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంను ఆమే ప్రారంభించి మాట్లాడారు. జరగబోయే సాధారణ ఎన్నికలలో 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, నేను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త కు అన్యాయం చేయం అన్నారు.

పరస్పర సహాకారం సమన్వయం తో పని చేయాలనీ సూచించారు. మంత్రి ఉత్తమ్ సహాకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు. కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థులు ప్రలోభాలకు గానీ మోస పూరిత, అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకట్ రత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకుల ను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల పోటీలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ బాబు, పట్టణ నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్య కర్తలు ప్రముకులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ పుట్టిన ఊరు అయక్కపేట

## సమ్మక్క సారలమ్మ వారసత్వ ఆడబిడ్డని నేను



భూపాలపల్లి జిల్లా 02 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) : సమ్మక్క పుట్టిన ఊరుగా చరిత్ర ప్రాశస్త్యంలో ఉన్న బయక్కపేట లోనే పూర్వకాలం నుండి గుడి ఉంది. ఇక్కడ చందా వంశస్తులు నిత్య పూజలు నిర్వహిస్తారు. బయ్యక్కపేట పూజారులు చూపుతున్న ఆధారాలను బట్టి పూర్వం బయ్యక్కపేటలోనే సమ్మక్క జాతర నిర్వహించే వారు. ఈ జాతరను చందా వంశస్థులయిన ఆదివాసీలు జరిపేవారు. చందా వంశీయులే ఇక్కడ 'తలపతులు'గా వ్యవహరిస్తారు. అయితే జాతరను జరిపే చందా వంశస్థులు ఈ చుట్టుపక్కల కోయగూడేల్లోనూ ఉన్నారు. బయ్యక్కపటలో కరువు కాటకాల వల్ల జాతరను నిర్వహించే శక్తి సన్నగిల్లడం, దాయాదుల మధ్య వచ్చిన అభిప్రాయ భేదాల వల్ల సమ్మక్క జాతరను బయ్యక్క పేట నుంచి మేడారానికి మార్చారు. సమ్మక్క జాతరను మేడారానికి తరలించే ప్రక్రియలో జరిగిన లిఖిత పూర్వక హామీలు కూడా ఇప్పటికీ చందా వంశీయుల వద్ద ఉన్నాయి అని అన్నారు. ఈ లిఖిత పూర్వక ఒప్పందాల మేరకు చందా వంశీయులు మేడారం జాతర హుండీ ఆదాయంలో వాటా పొందుతున్నారు. అలా సమ్మక్క జాతరను 1942లో మేడారానికి తరలించారు. అప్పటి నుంచి మేడారంలో జాతర మొదలైంది. సమ్మక్క-సారక్క దేవతల మహత్యంతో లక్షలాది మంది తరలివస్తుండడంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ జాతరను నిర్వహించడం మొదలు పెట్టారు. అప్పట్లో దీనిపై కోర్టు కేసుల వరకూ వెళ్లాయి. ఆ తర్వాత దేవాదాయశాఖ పరిధిలోనే జాతర నడుస్తోంది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహణ కోసం ప్రభుత్వం రెండేళ్ల కోసారి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఈ సారి జాతరకు రూ. 75 కోట్ల నిధులు వెచ్చించారు. కానీ ఆ వనదేవత జన్మస్థలంగా ప్రాశస్త్యం కలిగిన బయ్యక్కపేట పై మాత్రం సర్కార్ సీత కన్నేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల కోట్ల నిధులు, వేలాది మంది ఉద్యోగుల మ్యాన్ పవర్, ప్రభుత్వ యంత్రాంగం అంతా ఇక్కడే తిష్టవేసి మేడారం జాతర జరుపుతున్నప్పటికీ బయ్యక్కపేటలోని సమ్మక్క దేవాలయం అభివృద్ధిపై శ్రద్ధ చూపకపోవడం దారుణమని ఇక్కడి ప్రజలు, పూజారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 250 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం మరియు ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయానికి అనుగుణంగా నిర్మించింది ఈ చరిత్ర రాబోవు 1000 సంవత్సరాల వరకు గుర్తు ఉంటుందని అనేకసార్లు మంత్రి సీతక్క అన్నారు.

# 11 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి సునీతకు ఓటువేసి గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావ



బాన్సువాడ జనవరి 30 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ లో ఘనంగా మాత్మ గాంధీ 78 వ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే పోచారం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా బాన్సువాడ పట్టణం లో జాతిపిత మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి సందర్భం గా బాన్సువాడ పట్టణం పోచారం నివాసం లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతిభ పురస్కారం అవార్డును ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత తిరుపతయ్య



గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రవేశపెట్టిన ప్రతిభ పురస్కారం అవార్డు స్కీమ్ బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రవేశపెట్టిన ప్రతిభ పురస్కారం అవార్డు స్కీమ్ బ్రోచర్ ను ఆమె విడుదల చేశారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.విద్యార్థుల కోసం ప్రతిభ పురస్కారం అవార్డు లాంటి ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు యాజమాన్యాని సరితమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

గంభీరావుపేట జనవరి 2 విజన్ ఆంధ్ర)ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమంప్రభుత్వడిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో సోమవారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మరియు ఇన్ఫోసిస్ సౌజన్యంతో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులు ఉద్యోగ అవకాశ నైపుణ్యాలను పెంచుకోవాలని ఇందుకోసం సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రభాకర్, డాక్టర్ ఆంజనేయులు, ధర్మపురి, డాక్టర్ ఆది విష్ణు, వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, జగన్నాథం దీపిక తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భాగ్యరథి ఛాంపియన్స్ లీగ్ -- 2026 ప్రారంభం

## హెచ్ఎమ్‌టీ గ్రౌండ్‌లో క్రీడా సంబరాలు

## - విద్యతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం

## - అతిథుల వ్యాఖ్యలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర); భాగ్యరథి డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం క్రీడా సమ్మేళనం లో భాగంగా నిర్వహిస్తున్న "భాగ్యరథి ఛాంపియన్స్ లీగ్ – 2026" క్రికెట్ టోర్నమెంట్‌ను హెచ్ఎమ్‌టీ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపేలా జరిగిన ఈ ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త, నిజాంపేట్ బిజెపి మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ హాజరై టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఆయనతో పాటు అల్లేశ్వరి , ఈశ్వర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ , ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని, ఇలాంటి టోర్నమెంట్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేస్తాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, భాగ్యరథి డిగ్రీ కాలేజీ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ సమానంగా ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తామని అన్నారు. ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా వచ్చే అనుభవం జీవితంలో విజయానికి దోహదపడుతుందని సూచించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌తో పాటు ఆటగాళ్లను ఉత్సాహపరిచేలా అతిథులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# కాలనీల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం -- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

## పద్మనగర్ ఫేస్-1లో 4.50 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర); నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 131వ డివిజన్ పద్మనగర్ ఫేస్–1 కాలనీలో సుమారు రూ.4.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించడమే కాకుండా వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సంక్షేమ సంఘం సభ్యులను అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీ మొత్తం నిఘా నీడలోకి వస్తుందని, తద్వారా నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. కాలనీ అభివృద్ధి వేగవంతం కావాలంటే సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీవాసులు ఐకమత్యంగా మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే కాలనీలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, ఎస్సై ఏ. వినోద్ కుమార్, వాటర్ వర్క్స్ ఏఈ రవి పాల్గొన్నారు. అలాగే కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు ముత్యాలు, శివనాగిరెడ్డి, జయసింహారెడ్డి, కాసింపీరా తదితరులు హాజరయ్యారు. అలాగే కాలనీ సభ్యులు సత్యం, వేణు, కృష్ణారావు, మోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, చంద్రమౌళి, బొంబాయి శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ చారి, రాజు, వినోద్, సుధాకర్, శివతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధే నా లక్ష్యం - ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

## పద్మా నగర్ ఫేజ్--1లో రూ.43 లక్షలతో సీసీ రోడ్డుకు ప్రారంభం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర); కాలనీ అభివృద్ధిలో తన సంపూర్ణ సహకారం ఎప్పుడూ కొనసాగుతుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ స్పష్టం చేశారు. 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేజ్--1లో రూ.43 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత 12 ఏళ్లలో పద్మా నగర్ ఫేజ్--1 కాలనీని మౌలిక వసతుల కల్పనలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ సంఘం సభ్యులు ఇప్పటికే చేసిన అభివృద్ధి పనులను గుర్తిస్తూ, కొత్త అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తూ సహకరిస్తుండటం సంతోషకరమని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, ఎస్సై ఏ. వినోద్ కుమార్ పాల్గొన్నారు. అలాగే కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు ముత్యాలు, శివనాగిరెడ్డి, జయసింహారెడ్డి, కాసింపీరా తదితరులు హాజరయ్యారు. ఇక కాలనీ సభ్యులు సత్యం, వేణు, కృష్ణారావు, మోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, చంద్రమౌళి, బొంబాయి శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి చంద్ర, భాస్కర్ చారి, రాజు, వినోద్, సుధాకర్, శివతో పాటు పలువురు సీనియర్ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బగ్గుమన్న జటప్రోలు గ్రామసభ!!

✦ జటప్రోలు గ్రామసభలో వర్గాలకు వాగ్వాదం

✦ మహిళా సంఘం భవన స్థల విషయంలో గొడవపడిన గ్రామానికి చెందిన ఇరువర్గాల గ్రామస్తులు!

✦ అధికారులు ఉన్నారన్న సంగతిని మరిచిన ,ఇరువర్గాల ప్రజల మాటల గొడవ

✦ గ్రామ సభలో గొడవ పెద్దది అవుతుండడంతో సమాచారం తెలుసుకొని ఇరు వర్గాలను సభ నుండి చెదరగొట్టిన పెంట్లవెల్లి పోలీసులు



కొల్లాపూర్ ఫిబ్రవరి 2 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్లతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి గ్రామ సభలో కొన్ని ముఖ్య అంశాలను తీర్మానం ప్రవేశపెట్టడం కోసం సభ ముందు గ్రామస్తులకు చదివి వినిపించారు. సభ సజావుగా నడుస్తున్న సందర్భంలో, గ్రామస్తులు గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి ఒక్కొక్కటిగా తీసుకెళ్లారు. అంతలోనే జటప్రోలు గ్రామంలో నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని ఎందుకు ఆపుతున్నారని గ్రామానికి చెందిన ఒక పెద్ద మనిషి మరొక పెద్ద మనిషితో వాగ్వాదానికి దిగాడు. ఆ వాగ్వాదం కాస్త పెద్దదిగా మారి మహిళా సంఘం భవన స్థల విషయం వరకు చేరింది. చర్చి వద్ద ఉన్న స్థలంలో మహిళా సంఘం భవనాన్ని నిర్మించాలని ఒక వర్గం వ్యక్తులు , హైస్కూల్ కాంపౌండ్ పక్కన ఉన్న హెల్త్ సెంటర్ స్థలంలో నిర్మించాలని మరొక వర్గం వ్యక్తులు ప్రతిపాదనను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ఇరువర్గాల వాదనలతో గొడవ కాస్త పెద్దదిగా మారింది. ఇందులో పంచాయతీ కార్యదర్శి ఒక భవన నిర్మాణం తీర్మానం చేయాలంటే సర్పంచ్ తో సహా ఆరు మంది వార్డ్ మెంబర్ల సంతకాలు తప్పనిసరి కావాలని సభ ముందు గ్రామస్తులకు తెలిపింది. అక్కడ ఉన్న ఒక వర్గం వ్యక్తులు అధిక సంఖ్యలో తామే గ్రామ సభకు హాజరయ్యామని తీర్మానం లేదు కావలిస్తే మేమందరం సంతకాలు చేసి ఇస్తాం చర్చి స్థలంలో మహిళా సంఘం భవనాన్ని నిర్మాణం చేయాలని పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడారు. రూల్స్ కు అగైనెస్ట్ గా అలా చేయడం కుదరదని గ్రామస్తులకు పంచాయతీ కార్యదర్శి తెలిపింది ఆయన వాళ్లు సంతకాల సేకరించి పంచాయతీ సెక్రెటరీ ఇచ్చారు. ఇలా మాటలతో జరుగుతున్న గొడవ, సర్పంచ్ , వార్డు మెంబర్ల వరకు చేరింది. ఒకేసారి 2వ వార్డు మెంబర్, గ్రామ సర్పంచ్ లు చిన్నపాటి మాటలతో చర్చ జరుగుతుంది, సర్పంచ్ కుమారుడు 2వ వార్డ్ మెంబర్ పైకి పోలీసులు ఉన్నారన్న సంగతిని మరిచి వాళ్ళ సమక్షంలోనే రెండో వార్డ్ నెంబర్ పైకి దాడి చేయడానికి ప్రయత్నించాడు. అక్కడ ఉన్న పోలీస్ లు ఇరువర్గాల వాళ్లను చెదరగొట్టి గ్రామసభ నుండి పంపించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు అధికారులు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు అంగన్వాడి ఆశా ఉద్యోగులు , రైతులు,గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ ప్రాథమిక సామర్థ్యాలు తప్పనిసరి..



**=ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా పరిజ్ఞానం పై పూర్తి పట్టు సాధించాలి.**

**=జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ఫిబ్రవరి-02(విజన్ ఆంధ్ర) : విద్యా విభాగం విద్యార్థులందరికీ ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో ఎఫ్.ఎల్.ఎన్ (తొలిమెట్టు) అమలుపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి పూర్తయ్యే నాటికి ప్రతి విద్యార్థి ధారాళంగా చదవడం, రాయడం, కూడికలు,తీసివేతలు వంటి ప్రాథమిక గణిత సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్ అమలును పర్యవేక్షించాలని సూచించారు.
వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం, టి.ఎల్.ఎమ్ ద్వారా బోధన సులభతరం చేయడం, విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్ ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దారుఢ్యానీ పెంపొందిస్తాయి




**- ఎన్ పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్.**


**- సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఎన్.పిఎల్ - 12 టోర్నమెంట్ ప్రారంభం**

నందిగామ:ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర న్యూస్): క్రీడలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుఢ్యానీ పెంపొందిస్తాయని, స్నేహభావాన్ని కలిగిస్తాయని నందిగామ సిఐ ప్రసాద్ అన్నారు.సోమవారం నందిగామ మండలం కేంద్రంలోని విక్టరీ గ్రౌండ్ లో ఎన్ పి ఎల్ - 12 టోర్నమెంట్ స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని సిఐ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్ పిఎల్ - 12 టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ ప్రసాద్ మాట్లాడుతూ
యువకులు స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు కొనసాగించి క్రీడా స్ఫూర్తిని చాటాలని క్రీడాకారులకు సూచించారు.
నందిగామలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తే పూర్తి సహకారం అందిస్తానని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు యువతకు పిలుపు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి,దేపల్లి కుమారస్వామి గౌడ్,వార్డు సభ్యులు కిట్టు, శివగళ్ళ సురేష్ ,బొమ్మగళ్ళ నర్సింలు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు,జిల్లెల బాల్ రెడ్డి,దార లింగం,కృష్ణ రెడ్డి,జంగయ్య గౌడ్,కుందారం వెంకట్ రెడ్డి, వడ్ల రమేష్,చించేటి కృష్ణ గౌడ్,కృష్ణ యాదవ్, చించేటి శివ,అగ్గి సూరిఅర్ రంజిత్ రెడ్డి,నవీన్ రెడ్డి,శివగళ్ళ సుమన్,నరేందర్ రెడ్డి,తడకల జంగయ్య,మారుతి,టోర్నమెంట్ నిర్వాహకులు,ఆర్గనైజర్ ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,మనోజ్ రెడ్డి,కేశమోని రామచందర్,దార శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న వేషధారణతో సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి

గంభీరావుపేట ఫిబ్రవరి 2 విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో కోతుల బెడద విపరీతంగా ఉండడంతో సోమవారం రోజున గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి వినూత్న చింపాంజీ వేషధారణ తో గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ కోతులను తరిమారు. దీంతో గ్రామస్తులు సర్పంచ్ మద్దుల రాజిరెడ్డిని అభినందించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవం



గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) : గద్వాల పట్టణంలోని కోటలో వెలిసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. 18 ఏళ్ల క్రితం గద్వాల కోటలోని ఆలయ పరిసర ప్రాంతాలు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మంత్రాలయ మఠానికి అప్పగిం చారు. గద్వాల పెద్ద జాతరగా పిలువబడే శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు గద్వాల చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని కొలుస్తారు. పెద్ద జాతర సందర్భంగా గద్వాల ప్రాంతంలో భక్తుల రద్దీ నెలకొంటుంది. బ్రహ్మోత్సవాలలో ఫిబ్రవరి అదివారం 1న రాత్రి రథోత్సవ కార్యక్రమానికి, అంతకు ముందు జరిగే పూజా కార్యక్రమాలు మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ శ్రీపాదుల ఆశీస్సులతో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పులిహోర కోట హోమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం లింగంబావిలో తెప్పోత్సవం ఉంటుంది.

# రైతులకు యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోండి: మండల వ్యవసాయ అధికారి



మల్దకల్,ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని , రైతులకు యూరియా సరపరలో పారదర్శకత తీసుకవరడానికి యూరియా బుకింగ్ యాప్ ను ఈ రోజు నుంచి ఉపయోగించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ కె. రాజశేఖర్ గారు తెలిపారు. ఇందుకు గాను రైతులు ఫర్టిలైజర్ అప్పిలికేషన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని బుక్ చేసుకోవాలని దీనివల్ల యూరియా సరఫరా సక్రమంగా జరిగి , రైతులకి సమయానికి ఎరువులు అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు డీలర్స్ ,పీఏసిఎస్ వద్ద వేచి చూడాల్సిన అవసరం లేదు. రైతులు ప్రభుత్వం సూచనలు పాటించాలని యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి సలహాల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# ఎంఎన్ఆర్ హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్



చిలిపిచేడ్, ఫిబ్రవరి 2 విజన్ ఆంధ్ర : మండలంలోని అజ్జమర్రి గ్రామంలో సోమవారం నాడు ఎంఎన్ఆర్ హాస్పిటల్ బృందం వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని రోగులకు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి సంబంధించిన వారికి ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించి వెంటనే రోగికి సంబంధించిన మందులను అందజేశారు. ఎంఎన్ఆర్ హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్ ద్వారా జనరల్ మెడిసిన్ జనరల్ సర్జన్ ఆర్థోపెడిక్ గైనకాలజిస్ట్ ఆప్తమాలజీ పీడియాట్రిక్ ఇఎన్టి డెంటల్ వైద్యులు ఇట్టి క్యాంపులో సంబంధిత వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యశోద బిక్షపతి, మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి, డాక్టర్ అనిల్ జనరల్ మెడిసిన్,డాక్టర్ దీప్తి జనరల్ సర్జన్, డాక్టర్ కళ్యాణి ఓబిజీవై,డాక్టర్ ఫైజల్ ఆర్థోపెడిక్,డాక్టర్ తరుణ్ గైనకాలజిస్ట్, డాక్టర్ చరణ్ ఆప్తమాలజీ, డాక్టర్ మహేల ఈఎన్టి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎం ఎన్ రెడ్డి నగర్‌లో పాల వ్యాపారం చేస్తున్న యువకుడు అనారోగ్యంతో మృతి

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) -- హార్ట్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతూ 27 ఏళ్ల యువకుడు అమూల్ రావు మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.ఎన్. రెడ్డి నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అమూల్ రావు స్థానికంగా పాల వ్యాపారం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ, ఫిబ్రవరి 1 రాత్రి భోజనం చేసిన తర్వాత తన బెడ్‌రూమ్‌లో విశ్రాంతి తీసుకున్నారు. కొంత సమయం తర్వాత తల్లి తన కొడుకు అమూల్ రావు బెడ్ రూమ్ నుండి శబ్దం రావడం గమనించి అక్కడకు వెళ్లారు. అక్కడ కొడుకు అసహనంతో బాధపడడాన్ని గమనించిన తల్లి వెంటనే స్థానిక హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ రాత్రి 11:14 నిమిషాల వరకు చికిత్స అందించారు. అనంతరం డ్యూటీ డాక్టర్ అమూల్ రావు మృతి చెందారని ధృవీకరించారు. వైద్యుల ప్రాథమిక నివేదికల ప్రకారం, హార్ట్ స్ట్రోక్ ప్రధాన కారణంగా ఆయన మృతి చెందారని సూచించారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ విజయవర్ధన్ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నఅభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు



తెలకపల్లి, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఈనెల 1న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారుమండల పరిధిలోని ఆలేరులో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్తు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, లాంటి ఆరు గ్యారంటీల పథకాల అమలును సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జింకల ఈశ్వరయ్య, అవుట వెంకటస్వామి, వార్డు సభ్యుడు వెంకటయ్య, రామకృష్ణ, నవీన్, అంజి, మల్లేష్, రాజు, రాంచందర్, ఎండి నిరంజన్, బాలపీరు,తిరుపతయ్య, రాములు, బిచ్చయ్య, శ్రీను,శేఖర్, ఆలేరు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మడివాళ మాచయ్య గొప్ప యోగి



మల్దకల్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర):- రజకుల ఆరాధ్య దైవం మడివాళ మాచయ్య గొప్ప యోగి అని, రజకుల వృత్తిదారుల నీతి నిజాయితీ సేవ గొప్పదని చెప్పుకోవచ్చునీ మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అన్నారు. మడివాళ మాచయ్య స్వామి జయంతి సందర్భంగా మండల కేంద్రం లో స్థానిక శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం వెనుకగల మడివాల మాచయ్య స్వామి దేవాలయంలో రజకులు జయంతి మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యవర్గ సభ్యులు మడివాళ మాచయ్య స్వామి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు గా రజకులు కుల వృత్తిని నమ్ముకొని ప్రజలకు ఎంతో సేవలు బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడం చేస్తున్నారు.బట్టలు ఉతకడానికి ధోబి ఘాట్లు, లాండ్రీ షాపులకు, స్థలాలు లేక ఉచిత విద్యుత్ లేక గ్రామ రజకులు చాలా ఇబ్బందికి గురౌతున్నారనీ , ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికిప్రభుత్వం గుర్తించి రజకుల ను సమస్య లను పరిష్కరించాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ గోపాల్ రజక సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను వెలికి తీసే పత్రిక విజన్ ఆంధ్ర – ప్రముఖ కార్డియాలజిస్ట్

## -విజన్ ఆంధ్ర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఫిబ్రవరి 02:- హైదరాబాద్ నగరం లోని సూరారం రోడ్డులో గల ప్రముఖ మల్లారెడ్డి,నారా యణ ఆస్పత్రిలో సోమవారం రోజున విజన్ ఆంధ్ర దిన పత్రిక వార్షిక క్యాలెండర్ ప్రముఖ కార్డియాలజిస్ట్ సీనియర్ వైద్యులు డాక్టర్ అజ్మీర ప్రకాష్ వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఐదు సంవ త్సరాల నుండి విజన్ ఆంధ్ర దినపత్రిక లో ప్రజా సమస్యలపై కథనాల తో పాటు సమాజంలో గుర్తింపు పొందిన డాక్టర్స్,ఇంజ నీర్స్ ల కథనాలను కేవలం
విజన్ ఆంధ్ర దినపత్రిక లో రావడం విశేషమని,నేటి రోజుల్లో అనేక దిన పత్రికలు ప్రచురితం అవుతున్న ఆయా పత్రికల్లో స్థానిక సమస్యలపై స్పందించక పోవడం విచార కరమని,అలాగే విజన్ ఆంధ్ర పత్రికలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని,వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా ప్రజలు --ప్రభుత్వం మధ్య నమ్మ కాన్ని పెంపొంది స్తుందని,పైగ ప్రజలను చైతన్య వంతు లుగా మార్చి, తమ హక్కులు, బాధ్య తల పట్ల అవ గాహన కల్పి స్తుంది. అందు వల్ల పత్రిక కేవలం వార్తలు అందించే సాధనం మాత్రమే కాకుండా, ప్రజల స్వరం ప్రభుత్వానికి చేరవేసే వారధిగా, ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేసే దూతగా పనిచేస్తుందని అలాగే బాల్కొండ మండలం లోని ప్రజా సమస్యల గురించి కేవలం విజన్ ఆంధ్ర పత్రికలో తెలుగులోకి రావడం విశేషమని ఇందుకు విజన్ ఆంధ్ర దిన పత్రిక యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలుప్పుతూ,ప్రజా స్వామ్య వ్యవస్థలో నాలుగవా స్తంభం లాంటిదమి ఇందుకు విజన్ ఆంధ్ర యజ మాన్యాన్ని డాక్టర్ అజ్మీర ప్రకాష్ వివరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ ఆర్ సి ఇంచార్జ్ సీనియర్ జర్నలిస్టు " అల్లగొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయా లకు ప్రసిద్ధి " పుస్తక రచయిత బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మాట్లాడుతూ మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి లో నిజాంబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం గన్యాతాండ కు చెందిన వ్యవసాయ సామాన్య కుటుంబంలో జన్మించి నేడు 12 వేల మందికి గుండె సంబంధిత రోగులకు ఆపరేషన్ చేయించి ప్రాణాలు కాపాడిన వైద్య నారాయనో హరి అయిన డాక్టర్ అజ్మీర ప్రకాష్ పూర్తి జీవిత చరిత్ర కథానాన్ని విజన్ ఆంధ్ర దిన పత్రికలో తేదీ 28-01-2026,అలాగే ఇందూరు వార్త లోనే కాకుండ ఇందూరు దిన పత్రికలో మరియు విజన్ ఆంధ్ర దిన పత్రికల్లో డాక్టర్ అజ్మీర ప్రకాష్ పూర్తి జీవిత చరిత్ర కథానాన్ని ప్రాచురణ కావడం విశేషమని నర్సింగ్ రావు వివ రించారు. ఈ కార్యక్రమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శి సత్వవే సంతోష్ కుమార్,అలాగే 36 సంవత్సరాల క్రితం ఉప్పల్ వాలు పనిచేసిన గణిత శాస్త్ర ఉపా ధ్యాయులు మరియు కామరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల రిటైర్డ్ హెడ్మాస్టర్ ఈశ్వర్ మరియు 1995-96 బ్యాచ్ ఆర్మూర్ విద్యార్థి ఆర్. టీ. సి. సీనియర్ కండక్టర్ జి. శరనప్పా తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎసిపి



మందమర్రి,ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) మందమర్రి మండలంలోని రామకృష్ణాపూర్,మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులకు, రౌడీషీటర్లకు సోమవారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు అందరు నేరప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలని,నడవడికలో మార్పు రాకుంటే చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గొడవలకు, ఆందోళనలకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేసి జైళ్ళకు పంపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ రమేష్, ఎస్సై శ్రీధర్,నరేష్ సుమారు (30) మంది రౌడీ షీటర్లు, పాతనేరస్తులు ఉన్నారు.

## ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి...

### అదనపు కలెక్టర్ అంకిత్..

బోధన్, ఫిబ్రవరి02 (విజన్ ఆంధ్ర): రాబోయే మునిసిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అధికారి అంకిత్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో గల లయన్స్ కంటి ఆసుపత్రి సమావేశపు హాలులో ఎన్నికల అధికారులు పిఓ, ఏపిఓ లకు మాస్టర్ ట్రైనర్ ల చేత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి అదనపు కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. మునిసిపల్ ఎన్నికలను ఎలాంటి అంతరాలకు తావు లేకుండా అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యా అధికారి అశోక్, మునిసిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మాస్టర్ ట్రైనర్లు మున్సిపల్ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్



బోధన్, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్లో గల విజయ మేరీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అధికారి అంకిత్ పరిశీలించారు. సోమవారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి అదనపు కలెక్టర్ విజయ మేరీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను, ఎన్నికల సామాగ్రీ పంపిణీ కేంద్రం, కౌంటింగ్ హాల్ లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, తదితర అంశాలను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## బండ ఆధ్వర్యంలో భారీగా మజ్జిగ పంపిణీ

అనంతపురం ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాజన్న పల్లి గ్రామంలో వెలసిన అక్కమ్మ గార్ల తిరునాళ్ల సందర్భంగా ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ అంజి యాదవ్ (బండ) ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉదయం నుంచి సాయంత్రం దాకా వందలాది మంది భక్తులకు రుచికరమైన మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ ఈ చిరునాళ్ళకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివస్తున్న నేపథ్యంలో వారికి తెల్లదనాన్ని ఇచ్చే మజ్జిగను సర్పరి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సర్పంచ్ అంజి యాదవ్ తెలియజేశారు.

## ప్రతిభ వంతుల్ని గుర్తించే పత్రిక విజన్ ఆంధ్ర - ప్రముఖ కార్డియాలజిస్ట్




బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఫిబ్రవరి 02:- హైదరాబాద్ నగరం లోని సూరారం రోడ్డులో గల మల్లారెడ్డి,నారా యణ ఆస్పత్రిలో సోమవారం రోజున విజన్ ఆంధ్ర దిన పత్రికలో ప్రతిభావంతుల కథనాల సంచికను ఆవిష్కరణ చేస్తూ ప్రముఖ కార్డియాలజిస్ట్ సీనియర్ వైద్యులు డాక్టర్ అజ్మీర ప్రకాష్ మాట్లా డుతూ సమాజంలోని ప్రతిభ వంతుల్ని గుర్తించే పత్రిక విజన్ ఆంధ్ర దిన పత్రికే నని అయన అన్నారు. గత ఐదు సంవ త్సరాల నుండి విజన్ ఆంధ్ర దినపత్రిక లో ప్రజా సమస్యలపై కథనాల తో పాటు సమాజంలో గుర్తింపు పొందిన డాక్టర్స్,ఇంజ నీర్స్ ల కథనాలను కేవలం విజన్ ఆంధ్ర దినపత్రిక లోరావడం విశేష మని,నేటి రోజుల్లో అనేక దిన పత్రికలు ప్రచురితం అవుతున్న ఆయా పత్రికల్లో స్థానిక సమస్యలపై స్పందించక పోవడం విచార కరమని,ప్రజా స్వామ్య వ్యవస్థలో నాలుగవా స్తంభం లాంటిదని ఇందుకు విజన్ ఆంధ్ర దిన పత్రిక యాజ మాన్యానికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ ఆర్ సి ఇంచార్జ్ సీనియర్ జర్నలిస్టు " అల్లగొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయా లకు ప్రసిద్ధి " పుస్తక రచయిత బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే నిష్ణాతులను ప్రజానీకానికి, పాఠకులకు వివరించడమే విజన్ ఆంధ్ర దినపత్రిక ముఖ్య ఉద్దేశం అని ఇందులో భాగంగా మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి లో గుండె సంబంధిత ప్రతిభా వంతులైన డాక్టర్ అజ్మీర ప్రకాష్ నిజామా బాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం గన్యాతాండ కు చెందిన వ్యవసా య సామాన్య కుటుంబంలో జన్మించి నేడు 12 వేల మందికి గుండె సంబంధిత రోగులకు ఆప రేషన్ చేయించి ప్రాణాలు కాపాడిన వైద్య నారాయనో హరి అయిన డాక్టర్ అజ్మీర ప్రకాష్ పూర్తి జీవిత చరిత్ర కథానాన్ని విజన్ ఆంధ్ర దిన పత్రికలో తేదీ 28-01-2026,అలాగే ఇందూరు వార్త లోనే కాకుండ ఇందూరు దిన పత్రికలో పూర్తి జీవిత చరిత్ర కథానాన్ని ప్రాచురణ కావడం విశేషమని నర్సింగ్ రావు వివ రించారు. ఈ కార్యక్రమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శి సత్వవే సంతోష్ కుమార్,అలాగే 36 సంవత్సరాల క్రితం ఉప్పల్ వాలు పనిచేసిన గణిత శాస్త్ర ఉపా ధ్యాయులు మరియు కామరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల రిటైర్డ్ హెడ్మాస్టర్ ఈశ్వర్ మరియు 1995-96 బ్యాచ్ ఆర్మూర్ విద్యార్థి ఆర్. టీ. సి. సీనియర్ కండక్టర్ జి. శరనప్పా తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇష్టారాజ్యంగా ఉపాధి హామీ పనులు

### 16 వ విడత సామాజిక తనిఖీల్లో నిజాలు బట్టబయలు........

బాన్సువాడ ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర). గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు ఇష్టారాజ్యంగా కొనసాగినట్లు సోమవారం బాన్సువాడ మండల 16 వ విడత ప్రజావేదిక కార్యక్రమంలో అధికారులు చదివిన నివేది కలో వెల్లడి అయ్యాయి. బాన్సువాడ మండల అభివృద్ధి కార్యాలయం లో ప్రజా వేదిక ఎంపీడీవో ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో పనులు జరగకుండా బిల్లులు లేపిన సంఘటన, ఒకరి ఉపాధి హామీ కార్డుతో మరొకరు పనులు చేయడం జరిగిందని అధికారులు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పొరపాట్లు సహజమే అన్నట్లుగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ లో వెల్లడి కావడం తో అధికారులు అవాక్కయ్యారు. ఉపాధి హామీ పనుల్లో గ్రామస్థాయి అధికారులపై ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో ఆడింది ఆట పాడింది పాటగా పనులు కొనసాగినట్లు తెలుస్తోంది. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉపాధి పనులు నిర్వహించాల్సి ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండానే పనులు నిర్వహించి బిల్లులు లేపుకున్నట్లు తెలుస్తోంది. అవినీతి జరిగిన గ్రామాల్లో రికవరీ ఏ విధంగా ఉండబోతుందో అన్న సందేహాలు మండల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఆర్ డి ఓ రామన్ రావు, అంబుడ మెయిన్ శ్రీనివాస్, జిల్లా విజిలెన్స్ విభాగం వినోద్, ఎస్ ఆర్ పి మౌనిక, ఎస్ టి ఎం గారు, ఏపీవో బిక్షపతి, టి ఏ లు, ఎఫ్ఏ లు, గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# డికే అరుణమ్మ నాయకత్వం వర్ధిల్లాలి

### గద్వాల మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగురవేయాలి

### బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి



గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణమ్మ ఆదేశాల మేరకు బిజెపి జిల్లా కార్యాలయం(డికే బంగ్ల) నుంచి బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీకి పోటీ చేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థులు 34 మంది కి బి ఫారములు అందజేయడానికి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ ఎన్నికల అధికారులకు బీ ఫామ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ , గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీని గెలిపించి పట్టణ ప్రజలు అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. 37 వార్డులలో బీజేపీ అభ్యర్థులు పోటీ చేయడం జరిగిందని, ప్రతి వార్డులో బిజెపి అభ్యర్థి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె గద్వాల పట్టణ ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ ఎన్నికలలో గద్వాల మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల నాయకులు ,ప్రజలు కార్యకర్తలు, హాజరయ్యారు.

# నర్సాపూర్ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం




## -జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
## -నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్ 2 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని 6,7వ వార్డులలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ,కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని అన్నారు. నర్సాపూర్ పట్టణ సమగ్ర అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని, ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని తద్వారా మున్సిపాలిటీకి మరింత అభివృద్ధికి దోహదం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని కాంక్షిస్తూ, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, సుధీర్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చింతగట్టు సమ్మక్క జాతర... ఆదాయం రూ.4 లక్షల 15 వేలు

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం ఇప్పగూడెం చింతగట్టు సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ.4 లక్షల 15 వేల 7 వందలు వచ్చినట్టు జాతర కమిటీ చైర్మన్ తోట వెంకన్న, దేవాదాయశాఖ ఈవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సోమవారం జాతర ప్రాంగణంలో ఇప్పగూడెం, రంగరాయ గూడెం, కోమటి గూడెం, అక్కపల్లి గూడెం కుల సంఘాల సమక్షంలో హుండీలను లెక్కించారు. గత జాతరలో రూ. 3 లక్షల 96 వేలు రాగా ఇప్పుడు రూ.4 లక్షల 15 వేల 7 వందలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కరుణాకర్ సర్పంచులు రాణి అనిల్, శిరీష్ రెడ్డి, సోమయ్య, లక్ష్మణ్ కుల పెద్దలు కత్తుల కట్టమల్లు, మందపురం ఎల్ల గౌడ్, సూపర్ండెంట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మర్పల్లి కాంగ్రెస్ నాయకులు



మర్పల్లి పిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు గడ్డం అనన్య గెలిపే లక్ష్యంగా మర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు పసియుద్దిన్, మహేష్ , వెంకట్ వికారాబాద్ నియోజకవర్గ శివరామ్ నగర్ కాలనీలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయమే ధ్యేయంగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

వికారాబాద్ లోని శివరామ్ నగర్ కాలనీలో నీ 31వ వార్డు అభ్యర్థి మల్లికార్జున గౌడ్,32 బాదం అనురాధఅశోక్ తరపున ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పసియోద్దీన్, మహేష్ మరియు వెంకట్ గారు వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ, "చేతి గుర్తు"కే మీ అమూల్యమైన ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

గడ్డం అనన్య నాయకత్వంలో వికారాబాద్ మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలని వారు కోరారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించిన శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




నర్సాపూర్ 2 జనవరి (విజన్ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ముందుకు రావడం అభినందనీయం అని గౌరవ నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి టాపర్లు,తాలూకా స్థాయి టాపర్లు,జిల్లా స్థాయి టాపర్లకు తగిన విధంగా ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత ఉత్తేజాన్ని కలిగించి,ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు.కావున నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,విద్యలో మరింత ప్రతిభను కనబరచాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సాపూర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ శేఖర్,జూనియర్ మేనేజర్ శ్రీ మహేష్ లతో పాటు కంపెనీ ఏజెంట్లు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదం అపారం..



## 11వ వార్డులో గెలుపు ఖాయం
## - బీఆర్ఎస్ బీ-ఫారం అందుకున్న ఎండి జాహేద్

చేవెళ్ల,ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీ--ఫారం అందుకోవడం గర్వకారణమని ఎండి జాహేద్ అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా సోమవారం బీ – ఫారం స్వీకరించిన అనంతరం ఆయన 'విజన్ ఆంధ్ర' తో మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపు సాధించి 11వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. వార్డులో ప్రజల నుంచి విశేష మద్దతు, పెద్దల సంపూర్ణ సహకారం లభిస్తోందని తెలిపారు. దీనితో తన గెలుపు ఖాయమనే విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనకు ప్రధాన బలమని తెలిపారు. 11వ వార్డు ప్రజల ఆశీర్వాదం తనపై నిండుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్లోళ్ల కృష్ణారెడ్డి, దేశమల్ల ఆంజనేయులు, పెద్దోళ్ల ప్రభాకర్, ఎన్ను జంగారెడ్డి, గుడిపల్లి శేఖర్ రెడ్డి, రామగౌడ్, మల్గారి విజయభాస్కర్ రెడ్డి, దాతర్, రాజమల్లేష్ గౌడ్, జైపాల్, ఖలేద్, సలీం షాహెద్, మునవర్, తాహెర్, రియాజ్, వహీద్, ముజాఫర్, జగన్నాథ్ రెడ్డి, యాసీన్ భాయ్ తదితర నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి

మందమర్రి,ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) క్యాతనపల్లి మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,మందమర్రి సీఐ రమేష్,రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలవద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐకి ఏసిపి సూచించారు.



# అనారోగ్యంతో మృతి చెందిన పారిశుధ్య కార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## - కొలమా గ్రామపంచాయతీ సర్పంచ్ స్వాతి జగనాథ్ రాథోడ్

గాదిగూడ, ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని కొలమా పంచాయతీ పరిధిలోని ఎస్సి గూడ కు చెందిన కస్బె మహాదు పారిశు ధ్య కార్మికులు గా విధులు నిర్వహిస్తు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ రాథోడ్ స్వాతి జగనాథ్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. మీ కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

## మన ఇసుక వాహనం పై అవగాహన...




బోధన్, ఫిబ్రవరి02 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గల సమావేశపు హాలులో తహసీల్దార్ విఠల్ ఆధ్వర్యంలో మన ఇసుక వాహనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యదర్శులకు, జీపీవో లకు, వార్డు ఇంచార్జి లకు సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఇసుకను ఆన్ లైన్ లో ఎలా నమోదు చేయాలో ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ వికాస్ మహతో విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తక్కువ ధరలలో ఇసుక అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆన్ లైన్ లో నమోదు చేసుకుని ఇసుకను పొందవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ, ఆర్ఐ లు గంగాధర్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్‌లోకి రామతీర్థపు కృష్ణవేణి హరీష్ దంపతులు..

### వేములవాడ మున్సిపల్ పీఠంపై ఆది శ్రీనివాస్ గురి..

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : వేములవాడ రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ చైర్మన్ పీఠమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుండటంతో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. వేములవాడ మున్సిపల్ 12వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ రామతీర్థపు కృష్ణవేణి హరీష్ దంపతులు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఆది శ్రీనివాస్, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి, ప్రజలు ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న ఈ చేరికల జోరుతో ప్రత్యర్థి పార్టీలు తీవ్ర అయోమయంలో పడ్డాయి. వేములవాడ అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రతి కార్యకర్త అండగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జోరుగా బిజెపి ఇంటింటి ప్రచారం

### బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ

అలంపూర్ ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) : ఐజ పట్టణం 10వ వార్డ్ దుర్గ నగర్ లో బిజెపి అభ్యర్థి రామ తులసి అశోక్ ఇంటింటి ప్రచారం మొదలు పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ, ఈరోజు దేశం ధర్మం రక్షణ విద్య వైద్యం వ్యవసాయం పట్టణాలు దినదిన అభివృద్ధి జరుగుతుంది అంటే కేవలం మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ద్వారానే సాధ్యమైనదని అన్నారు. ఇక మీదట కూడా భవిష్యత్తులో కూడా దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టే పార్టీ బిజెపి పార్టీ కాబట్టి ప్రతి ఇంటింటి ఓటర్లకు కమలం పువ్వు పై ఓటు వేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి అర కొర నిధులతో అన్యాయం

TPTF జిల్లా ప్రధాన కార్యదర్శి, టి వెంగళరావు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని టీ.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు అన్నారు. సోమ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు తగిన మొత్తంలో జరగడం లేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 2.6 శాతం మాత్రమే. ఎన్ని ప్రసంగాలు చేసిన క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేటువంటి పిల్లలకు గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా అందని ద్రాక్షా గానే మిగిలిపోతుంది. విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం వలన విద్యారంగానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఊదరగొట్టే ప్రసంగాలు ఇస్తున్న పాలకులు, విద్యారంగం పట్ల బడ్జెట్లో సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ పట్ల ప్రసంగాలు ఎన్ని చేసినా పేదలకు విద్య అందడం చాలా కష్టం. గత సంవత్సరము కేటాయింపు2.6 కంటే ఈ సారి ఏమాత్రం పెరుగుదల లేకపోవడం గమనార్హం . ప్రపంచంలో వస్తున్నటువంటి మార్పులకు ,శాస్త్రీయ, సాంకేతిక, విద్యను బలోపేతం చేయడంలో ఇలాంటి విద్యారంగ బడ్జెట్ దీనికి సరిపోనిది.ఇప్పటికైనా పాలకులు బడ్జెట్లో విద్యకు మరింత నిధులు కేటాయింపులు జరగాలని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు పేర్కొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు

గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు హాజరై,రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు. అనంతరం బాసు హనుమంతు నాయుడు క్రీడాకారులకు కబడ్డీ టోర్నమెంట్ జెర్సీలను అందజేశారు.గ్రామస్తులు క్రీడాకారులు శాలువా తో ఘనంగా సత్కరించారు.



ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శ్రీశ్రీ మారెమ్మ అవ్వ దేవర మహోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ వల్ల యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని,భవిష్యత్తులో ఇలాంటి రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు,గెలిచాము అని గర్వపడవద్దు అని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడిపోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి,మోనేష్, చక్రధర్ రెడ్డి,శేఖర్ నాయుడు, శ్రీరాములు, రజినీబాబు, నరేష్, తిమ్మప్ప, నరసింహులు, గోవిందు,అంజి,కృష్ణ,రవి,రాజు,వీరేష్, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 17వార్డ్ లో బిజెపి అభ్యర్థి ప్రమీల తరుపున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి

అలంపూర్ ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) : అయిజ పట్టణం 17వార్డ్ లో బిజెపి అభ్యర్థి ప్రమీల మాదన్న తరుపున జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారం మొదలు పెట్టడం జరిగినది.

ఈ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి బిఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలు అయిజ లో కనీస అభివృద్ధి చేయలేదని విమర్శించారు.రోడ్లులు, డ్రైనేజిలు, కనీస అభివృద్ధి కి నోచుకోలేదు అని, మునిసిపల్ లో 60 కోట్ల నిధులు వచ్చినా కనీస అభివృద్ధి చెందలేదు అని అన్నారు. కేద్రం ప్రభుత్వం నుండి భారీగా పట్టణాలకు నిధులు ఇస్తున్నారు అని, దినదిన అభివృద్ధి జరుగుతుంది, అంటే కేవలం మన దేశ ప్రధాని ప్రియతమ నేత నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ద్వారానే సాధ్యమైనదని తెలిపారు. ఇక మీదట కూడా భవిష్యత్తులో కూడా దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా



నిలబెట్టే పార్టీ బిజెపి పార్టీ కాబట్టి ప్రతి ఇంటింటి ఓటర్లకు కమలం పువ్వు పై ఓటు వేయాలని కోరడం జరిగినది

ఈ కార్యక్రమంలో పట్టణ ఉపఅధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నర్సింహా, నవీన్, తదితరులు పాలుగోన్నారు

## 11 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి సునీతకు ఓటువేసి గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి

అలంపూర్ ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి సునీత బస్వరాజు తరుపున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి అచారి ప్రచారంలో పాల్గొన్ని ఓటువేసి గెలిపించండని ఓటరులను కోరారు.

ఐజ పట్టణంలోని 11వ వార్డు నందు వాడలో 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి సునీత బసవరాజ్ ప్రచారం చేస్తూ,చదువుకున్న వ్యక్తిగా నన్ను గెలిపిస్తే కాలనీలో సీసీ రోడ్ల వ్యవస్థను, డ్రైనేజీ వ్యవస్థను అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా చేయిస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు మేడికొండ లక్ష్మీ కాంతారావు, ఆర్ శ్రీధర్ , బడే సాబ్ యువ నాయకులు కురువ వీరేష్, అనిల్ ,వెంకటేష్, భీమేష్, షఫీ ,శాలు అనిల్ మాసూమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతిభ పురస్కారం అవార్డును ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



### కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత తిరుపతయ్య

గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రవేశపెట్టిన ప్రతిభ పురస్కారం అవార్డ స్కీమ్ బ్రోచర్ ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రవేశపెట్టిన ప్రతిభ పురస్కారం అవార్డ స్కీమ్ బ్రోచర్ ను ఆమె విడుదల చేశారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.విద్యార్థుల కోసం ప్రతిభ పురస్కారం అవార్డు లాంటి ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు యాజమాన్యాని సరితమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 16వవార్డు మున్సిపల్ బరిలో వైద్యం కిరణ్

**ప్రచారంలో దూసుకుపోతున్న వైద్యం కిరణ్**

**16వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన...**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 2: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది.ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో వైద్యం కిరణ్ పోటీ చేస్తున్నారు.మున్సిపల్ రాజకీయాల్లో వైద్యం కిరణ్ తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో వైద్యం కిరణ్ కు మంచి పేరు ఆదరణ ఉండటముతో గెలుపు ఖాయమని ప్రజలు తెలిపారు.చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ లో పట్టణ సమస్యలపై అనుభవం ఉండటం. సమస్యలపై అవగాహన ఉందని వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది.వైద్యం కిరణ్ కి అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు.వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు.వారి పయనం విజయపథంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వార్డులో ప్రధాన సమస్యలు రేషన్ షాప్ వార్డుకు దూరంగా ఉందని వార్డులో ఏర్పాటు చేస్తానని,ప్రధాన రహదారిలోని దుకాణాలలో వరద నీరు రాకుండా చర్యలు, డ్రానేజీలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యం కిరణ్ ని కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల్ గ్యాస్ యోజన పథకం ద్వారా 20 మంది లబ్ధిదారులకు గ్యాస్ సిలెండర్ల పంపిణీ



**పెద ప్రజలకు సేవ చేయడం మా లక్ష్యం – మాజీ సర్పంచ్ జంగం మంజుల నాగయ్య స్వామి**

అందోల్ /మెదక్ ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలం సింధోల్ గ్రామ మాజీ సర్పంచ్ జంగం మంజుల నాగయ్య స్వామి సోమవారం ప్రధానమంత్రి ఉజ్వల్ గ్యాస్ యోజన పథకంలో భాగంగా లబ్దిదారులకు 20గ్యాస్ సిలెండర్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామ అభివృద్ధిలో భాగంగా పదవిలో ఉన్న లేకున్న ప్రతి ఇంటికి, ప్రతి పెద ప్రజలకు సేవ చేయడానికి సింధోల్ గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు.రాజకీయ పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం మా లక్ష్యం అని అన్నారు.

# సీఎం కప్‌తో గ్రామీణ క్రీడలకు ఊపు

## మండల స్థాయి క్రీడలు ఘన ప్రారంభం

మర్పల్లి జనవరి 31 (విజన్ ఆంధ్ర):గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు మండల కేంద్రంలో శనివారం జోరుగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం కార్యాలయ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలను ఇంఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ ,సర్పంచ్ రామేశ్వర్ మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు నూతన ఉత్సాహం కలుగుతోందన్నారు. క్రీడలు కేవలం వినోదానికే కాకుండా యువతను క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, పోటీ భావన వైపు నడిపిస్తాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగడానికి సీఎం కప్ దోహదపడుతుందని తెలిపారు.

, మండల స్థాయిలో క్రీడల నిర్వహణతో యువతలో క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతోందన్నారు. సీఎం కప్ గ్రామీణ క్రీడాకారులకు పెద్ద వేదికగా మారిందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారు. విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. క్రీడల ప్రారంభ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో హైడ్రా రక్షించిన నాలుగు పార్కులు... మౌలిక వసతుల కోసం ఎదురుచూపు

**అభివృద్ధి లేక నిరుపయోగంగా మారిన పార్కులు; అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో అసంతృప్తి**

**మౌలిక వసతులు కల్పించాలని ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కు వినతి**

నిజాంపేట్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బృందావన్ కాలనీ, కేజీఎం కాలనీ, వివిఎన్ఆర్ కాలనీ ప్రాంతాల్లోని నాలుగు పార్కులు గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాలకు గురై స్థానిక వాసులకు నిరీక్షణగా మారాయి. దీంతో స్థానిక వాసులతో కలిసి నిజాంపేట్ మాజీ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ పూర్తి ఆధారాలతో హైడ్రాకు ఫిర్యాదు చేయగా, హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించింది.

అయితే, ఆక్రమణల నుంచి విముక్తి కల్పించిన తర్వాత కూడా ఈ పార్కుల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో, అవి ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగ స్థితిలో ఉన్నాయి. బెంచీలు, తాగునీరు, విద్యుత్ దీపాలు, పిల్లల ఆటస్థలాలు వంటి సౌకర్యాలు లేకపోవడంతో వాకింగ్‌కు, విశ్రాంతికి కూడా అనువుగా లేకపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై డిప్యూటీ కమిషనర్ షబీర్ అలీకి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, తగిన చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని ఆకుల సతీష్ ఆరోపించారు. ఫలితంగా, ఫెన్సింగ్ వేసినప్పటికీ పార్కులు మరోసారి కబ్జాలకు గురయ్యే ప్రమాదం



ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో

ఈ సమస్యను తాజాగా కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ దృష్టికి వినతి పత్రం రూపంలో తీసుకెళ్లగా, స్వీకరించిన ఆయన తక్షణమే పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి, పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆకుల సతీష్ ---

కేజీఎం కాలనీ పార్కులు: బాచుపల్లి కేజీఎం కాలనీ లేఔట్‌లోని 2,000 చ.యార్డుల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్కులు 2022లో కబ్జాకు గురయ్యాయి అని వినతి పత్రంలో పేర్కొన్నారు. అప్పట్లో చేసిన ఫిర్యాదులకు స్పందన లేకపోయినప్పటికీ, 2025లో హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేశారన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించలేదన్నారు.

బృందావన్ కాలనీ పార్క్: సర్వే నెంబర్ 93లోని 20 గుంటల ప్రభుత్వ భూమిని 2020లో పార్కుగా అభివృద్ధి చేయాలని ఉత్తర్వులు జారీ అయినప్పటికీ అమలు కాలేదన్నారు. అభివృద్ధి లోపంతో 2025లో కబ్జాకు గురైన ఈ స్థలాన్ని హైడ్రా కాపాడినప్పటికీ, మౌలిక సౌకర్యాలు ఇప్పటికీ అందించలేదన్నారు.

వివిఎన్ఆర్ పార్క్: 3 ఎకరాల విస్తీర్ణంలో రూ. 2 కోట్ల నిధులతో పార్కు, నర్సరీగా అభివృద్ధి చేసిన ఈ స్థలం 2023లో కబ్జాకు గురైందని తెలిపారు. హైడ్రా ఆక్రమణలు తొలగించినా, తదుపరి అభివృద్ధి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో తెలియజేశారు . ఈ మేరకు ఆయన పార్కుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలన్నారు. పార్కుల్లో స్థలాలను చదును చేసి మొక్కలు నాటి, బెంచీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలి ఆక్రమణదారులపై, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ గౌడ్, అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్‌లో భక్తిశ్రద్ధలతో శ్రీనివాస కల్యాణ మహోత్సవం



### కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి -- ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర); బౌరంపేట్ డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ కే కాలనీలో వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దమ్మన నవీన్ రెడ్డి ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, సామరస్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సహన భావనలు పెరగాలంటే ధార్మిక కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు కొలన్ కృష్ణ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి, సిద్ధనోల సంజీవరెడ్డి, పోచంపల్లి రమేష్ బాబు, మైసిగారి శ్రీనివాస్, వారుగాని వాసు, అది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని దర్శించుకున్నారు. స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీనివాస కల్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగింది.

# రైతులకు గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం




నడిగూడెం ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నెబోయిన రామారావు, పల్లి సంజీవరెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు లో మంగళవారం అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ చైర్మన్ పెండెగంటి విజయ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రంజాన్ రమేష్, కుదుముల వెంకట రామి రెడ్డి, టి. నాగరాజు, డాక్టర్ చల్ల నాగేశ్వరావు, బీ ఆర్ సోమ శేఖర్ రెడ్డి, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు తగవు



బద్వేలు, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు తగవని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయనీ రాజకీయ చరిత్రలో సీనియర్ నాయకుడు అయినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను బూతులు తిట్టడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు బద్వేలు మాజీ మండల అధ్యక్షులు బీరం జయరామిరెడ్డి అన్నారు రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై వ్యక్తిగతంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ఉండవచ్చు గానీ, అవి హద్దుల్లో ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు.

ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా వైసీపీ తన తప్పులను దాచిపెట్టాలని చూస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు కుటుంబంపై వైసిపి నాయకులు అనుచితంగా మాట్లాడిన సందర్భాలు ప్రజలకు గుర్తున్నాయని తెలిపారు.ప్రజలు ఇప్పటికే ఇలాంటి రాజకీయ నాయకులను తిరస్కరించారని, అయినా వారిలో మార్పు లేకపోవడం వారి మూర్ఖత్వం అన్నారు ముఖ్యమంత్రి పై చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని టిడిపి నాయకుడు జయరాం రెడ్డి డిమాండ్ చేశారు.రాజకీయాల్లో ఒకరినొకరు గౌరవించుకోవాలని, హద్దులు దాటకుండా మాట్లాడాలని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు


# ఫిబ్రవరి 12 న జరగబోయే సమ్మెను జయప్రదం చేయండి




నడిగూడెం ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : ఫిబ్రవరి 12న జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నడిగూడెం మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కార్మిక వర్గాన్ని కోరారు నడిగుడ మండల కేంద్రంలో సోమవారం నాడు జరిగిన సమావేశంలో రైతు సంఘం బెల్లంకొండ సత్యనారాయణ తో పాటు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పదోసారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో కార్మికుల సంక్షేమం కోసం ఒక రూపాయి కూడా కేటాయించలేదని తమ శ్రమ ద్వారా ఉత్పత్తిని సాధించి దానిద్వారా ప్రభుత్వాలకు ఆదాయం తీసుకొచ్చే కార్మిక వర్గానికి బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు, ఫిబ్రవరి 12వ తారీకు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు షేక్ జాని, మామిడి తిరపయ్య ,పేరయ్య ఎలుగూరి వెంకన్న, దున్న రవి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల వారికి సమూచిత స్థానం

### -బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన శ్యాం రావ్



కాగజ్ నగర్ ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అనుచరుడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు వారి అనుచరులతో కలిసి సోమవారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో బహుజనులందరికి అన్యాయం జరుగుతుందని అందుకే బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్టు ఆయన తెలిపారు.ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చింతగూడ సర్పంచ్ లస్మక్క,ఉపసర్పంచ్ ఆకాష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫామ్ లు అందజేత...

బోధన్, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బోధన్ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డిల చేతుల మీదుగా వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులకు బిజెపి పార్టీ బీఫామ్ లు అందుకున్నారు. 1వ వార్డు నాగజ్యోతి, 3వ వార్డు పుష్పలత, 4వ వార్డు భార్గవి, 9వ వార్డు రాములు, 11వ వార్డు రేణుక, 13వ వార్డు కృష్ణ, 15వ వార్డు శ్రీనివాస్, 16వ వార్డు అరవింద్, 18వ వార్డు వినోద్, 23వ వార్డు శారద, 24వ వార్డు దుర్గా ప్రసాద్, 27వ వార్డు ఆసియా బేగం, 32వ వార్డు సురేఖ, 37వ వార్డు వినోద్, 38వ వార్డు గాదె సౌందర్య లు తమ బీ ఫామ్ లు అందుకున్నారు. సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తమ బీ ఫామ్ లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, ఐటీ కన్వీనర్ శ్రీకాంత్ పట్టణ అధ్యక్షులు గోపి, ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్ లు ఉన్నారు.



# నూతన పారా లీగల్ వాలంటీర్స్‌కు శిక్షణ

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో సోమవారం న్యాయవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన పారా లీగల్ వాలంటీర్స్ కు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని సంస్థ యొక్క పనితీరును గురించి వివరిస్తూ సంస్థ ఏవిధంగా ప్రజలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందో వివరించారు. సంస్థ గ్రామాలలో, పాఠశాలల్లో కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో మరియు మహిళా సంఘాల కార్యాలయాలలో ఏ విధంగా న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన పథకాలను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అమలు పరుస్తున్న విధానాన్ని తెలియజేశారు. సామాజిక సేవలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థతో భాగస్వాములు కావడానికి పారా లీగల్ వాలంటీర్స్ గా చేరవచ్చు అని తెలిపారు కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు పాల్గొన్నారు.


## జోగిపేట మున్సిపల్ 15 వార్డు అభ్యర్థి సత్యనారాయణ (చిట్టీ బాబు ) జోరందుకున్న ప్రచారం

### -కులమతాలకు అతీతంగా ప్రజా సేవ చేయడం నా లక్ష్యం



అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర ): జోగిపేట – అందోల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 15 వార్డు అభ్యర్థిగా ఏ.సత్యనారాయణ (చిట్టీ బాబు ) తన ప్రచారంలో జోరుపేంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం తన లక్ష్యం అని అన్నారు. ఎవరు ఆపదలో ఉన్న తాను అండగా ఉంటానని, వార్డు అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు. తాను ప్రజా సేవకున్ని మిలో ఒక్కడిని విన్నుతంగా ప్రచారం చేస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లను గెలిపించి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని అన్నారు. పెద ప్రజలకు అండగా ఉండేందుకు తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.

## రైతులకు ఎరువులు వాడకంపై సూచనలు సలహాలు



బంగారు పాల్యం జనవరి 2 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారుపాలెం మండల వ్యవసాయ అధికారి ఎం భారతి రైతులకు ఎరువులు వాడకంపై సూచనలు సలహాలు ఇచ్చారు ముఖ్యంగా రైతులు రసాయన వీరులు వాడడంతో నేల సాంద్రత తగ్గిపోతుందని గ్రామీణ పంటలు దిగుబడి తగ్గిపోవడం జరుగుతుందని అలాగే ముఖ్యంగా రైతులు సేంద్రియ ఎరువులు వాడడం పెంచుకోవాలని ఆమె మండల రైతులకు సూచనలు ఇచ్చారు అలాగే మండలానికి యూరియా 250 టన్నులు రావడం జరిగిందని ప్రతి రైతుకు యూరియా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు కొన్ని గ్రామాల్లో కుటుంబం లో ఐదు మందికి ఇంకా ఎక్కువ మందికి భూమి పాస్ పుస్తకాలు ఉండడంతో ఒకరికే ఒకే కుటుంబానికి 5మూట్లు ఇవ్వటంతో యూరియా కొరత అనేది ఏర్పడుతున్నదని అలాగే ప్రతి కుటుంబానికి యూరియా అందుటకు మేము ఒక ప్రణాళిక ప్రకారం యూరియా ఇస్తున్నామని ఆమె తెలిపారు ప్రతి రైతు పై విషయాన్ని గమనించగలరని ఆమె కోరారు బంగారుపాళ్యం మండల అధికారి ఎం భారతి పై విషయాలు తెలియజేశారు

# దేవాలయ భూముల హద్దుల అధికారిక సర్వే చెయ్యండి

### - సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య




కోదాడ, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): శివాలయం, శ్రీ వర వర రంగనాయక స్వామివారి దేవాలయ భూముల హద్దుల అధికారిక సర్వే చెయ్యాలని గ్రామ సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గల శివాలయము శ్రీ వరవర రంగనాయక దేవాలయ భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయుట కొరకు ఆర్డీఓ సూర్యనారాయణకు సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన ఊరు

మన వారసత్వం (మేరా గాన్ మేరీ దారోహార్) పథకం కింద గ్రామంలో దేవాలయ భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ జాతీయ పథకం మన ఊరు -- మన వారసత్వం ఆధారంగా, గ్రామ సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి గ్రామ సభ తీర్మానం చేసింది. ఈ పథకం గ్రామాల సాంస్కృతిక మ్యాపింగ్, హెరిటేజ్ సైట్లు, ఆలయాలు, సంప్రదాయాలు డాక్యుమెంట్ చేయడంపై దృష్టి సారిస్తుంది.

దీని కింద గణపవరం గ్రామంలోని శివాలయం, శ్రీ వర వర రంగనాయక స్వామివారి దేవాలయ భూముల హద్దులను అధికారిక సర్వే ద్వారా నిర్ణయించి, రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు త్వరగా సర్వే నిర్వహించి, తగిన ఉత్తర్వులు జారీ చేయాలని మనవి. ఇది గ్రామ వారసత్వ పరిరక్షణకు, భవిష్యత్ తరాలకు అందజేయడానికి కీలకమైనదని అన్నారు.

# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో విలీనం చేయాలి

### -అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘం అధ్యక్షులు బ్రహ్మం




అందోల్ /మెదక్ ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర ): మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నాయకులతో కలిసి ఎంపీడీఓ వేద ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సందర్భంగా మెదక్ జిల్లాను అన్యాయంగా దూర ప్రాంతంలో ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలిపిందని దీనివల్ల ఉద్యోగులకు, నిరుద్యోగులకు, తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గం రాబోయే రోజుల్లో అసెంబ్లీ నియోజకవర్గం అవుతుందని, అందరికీ ఆమోదయోగ్యమైన చార్మినార్ జోన్ లో కలిపితే ఈ ప్రాంత ప్రజలందరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగ ఉపాధి, బదిలీల విషయంలో రాజన్న సిరిసిల్ల జోన్లో ఉండడంవల్ల సరైన న్యాయం జరగడం లేదని ప్రభుత్వం వెంటనే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో విలీనం చేయాలని కోరారు. ఎన్నికల హామీలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రచార సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని , ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, గణపతి ,భూమేష్, సంతోష్, శివకుమార్, పాటు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే విచారణ ఎదుర్కోవాల్సిందే...!

ఆనాడు జాతిపిత గాంధీజీ పదవులను త్యాగం చేశారని, దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమకారుడు కాదా? అని ప్రశ్నించారు. ఆనాడు తలుపులు బద్దలు కొట్టి కోదండరాంను అరెస్టు చేసినప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. నోటీసులు ఇచ్చి విచారణకు పిలిస్తేనే ఏదో జరిగినట్లు రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రావి నారాయణ రెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, పదవులు, వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్న వాళ్లు ఉద్యమకారులు ఎలా అవుతారన్నారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడు అర్థం చేసుకుని.. హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేదన్నారు. ప్రజలే తప్పు చేశారని చెప్పడం.. ఇదెక్కడి ప్రజాస్వామ్యం, ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణం అని ప్రశ్నించారు. అక్రమ మార్గం ఎంచుకున్న వారికి ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందే అని అంబేద్కర్ చెప్పారని, శిబు సోరెన్ లాంటి వాళ్లు విచారణ ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మధ్య యుగాల చక్రవర్తులు తమ బాధను రాజ్యం బాధగా ప్రచారం చేసేవారని, ఇది ప్రజాస్వామ్య యుగమని, మధ్య యుగాల చక్రవర్తులకు కాలం చెల్లిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో తప్పు చేసినవారు విచారణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేశారు.

**జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అవార్డు దక్కడం సముచితం:**

రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కారం జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గారికి దక్కడం సముచితమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. తొలి తరంలో బూర్గుల రామకృష్ణారావు, రావి నారాయణ రెడ్డి స్ఫూర్తినిస్తే, మలి తరంలో జైపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లాంటి వాళ్లు తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తి నింపారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. 2019 లో నిబద్ధత కలిగిన, ప్రశ్నించగలిగిన వారు రాజకీయాల్లో ఉండాలని జైపాల్ రెడ్డి గారిని తాను కోరానని గుర్తు చేశారు. ఆ సమయంలో తరం మారింది.. ప్రత్యక్ష రాజకీయాలకు తను దూరం అని, యువతరం రాజకీయాల్లో ఉండాలని జైపాల్ రెడ్డి తనను ప్రోత్సహించారని తెలిపారు. సమాజంలో వస్తున్న మార్పును, ప్రజల ఆలోచనని గౌరవించిన గొప్ప నాయకులు జైపాల్ రెడ్డి, రావి నారాయణరెడ్డి అని సీఎం అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారి నిబద్ధత మోదీని బయపెడుతుందని ఆయనను రాహుల్ గాంధీ ఉపరాష్ట్రపతిగా బరిలో దించారన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య స్ఫూర్తిని అందించాలనే ఏక పార్టీ, ఏక వ్యక్తి పాలనకు వ్యతిరేకంగా సుదర్శన్ రెడ్డి గారు ఎన్నికల బరిలో దిగారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి రావి నారాయణరెడ్డి పురస్కారం అందించడం సముచితమని ముఖ్యమంత్రి తెలిపారు.

**రావి నారాయణ రెడ్డికి సముచిత గౌరవం కల్పిస్తాం:**

అరాచక శక్తులకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు రావి నారాయణరెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పేద ప్రజల కోసం తన 500 ఎకరాల భూమిని దానం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడి వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆయన పోరాడారన్నారు. బండెనక బండి కట్టి, పదహారు బండ్లు కట్టి అని తెలంగాణ సమాజాన్ని చైతన్యం చేసిన బండి యాదగిరి లాంటి నిరక్షరాస్యులను ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. దేశంలో మొట్ట మొదటి ప్రధాని నెహ్రూ కంటే ఎక్కువ మెజారిటీతో పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారన్నారు. ప్రజా తీర్పును ప్రతిబింబించేలా ఆనాడు మొట్టమొదటి పార్లమెంట్ భవనాన్ని రావి నారాయణరెడ్డితో నెహ్రూ ప్రారంభింపజేశారని సీఎం తెలిపారు. అరవై ఏళ్ల వయసులో ప్రజలకు స్ఫూర్తినిస్తూ పార్టీ, రాజకీయ పదవుల నుంచి తప్పుకున్న గొప్ప నేత రావి నారాయణరెడ్డి అన్నారు. ఈ కాలంలో ప్రజలు ఓడించినా కొందరు పదవులు వదులుకోవడానికి సిద్ధంగా ఉండటం లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల తరువాత రావి నారాయణ రెడ్డి గారికి సముచిత గౌరవం ఇచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. సచివాలయంలోఅందరితో సమావేశమై తెలంగాణలో సముచిత గౌరవం కల్పించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

**రాజ్యాంగంపై దాడిని తిప్పి కొట్టాలి:**

రాజ్యాంగాన్ని రద్దు చేయడమే బీజేపీ రహస్య ఎజెండా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీ ప్రభుత్వం దేశంలో ఏక పార్టీ, ఏక వ్యక్తి వ్యవస్థను తీసుకువచ్చే కుట్ర చేస్తోందన్నారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదం ఫలించకపోవడంతో రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కాలరాయాలని బీజేపీ ూ×= ను తీసుకువచ్చిందన్నారు. ఓటు హక్కును కాలరాయాలన్న కుట్రపై కమ్యూనిస్టులు గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. రాజ్యాంగంపై దాడి జరుగుతోందని.. దీనిపై మనమంతా ప్రజల్లో చైతన్యం కలిగించాలని పిలుపునిచ్చారు. నాణానికి ఒకవైపు కాంగ్రెస్, మరోవైపు కమ్యూనిస్టులు నిలిచి రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడాలని తెలిపారు.

## కొల్లాపూర్ మండలంలో ఫిబ్రవరి 4వ తేదీన సీఎం ఆటల పోటీలు

### గ్రామస్థాయిలో నిర్వహించిన ఆటలు పోటీలో సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థు లు పాల్గొనండి



కొల్లాపూర్ ఫిబ్రవరి 2 : (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో సీఎం కప్ పాటల పోటీలను ఫిబ్రవరి 4 వ.తేదీన మండల పరిధిలో నిర్వహించబడును. కావున గ్రామ స్థాయిలో ( ఈవేంట్ వారీగా ) అటల పోటీలో సెలెక్ట్ అయినటువంటి విద్యార్థినీ విద్యార్థులందరూ పాల్గొనవలసిందిగా మండల విద్యాశాఖ అధికారి సూచించారు. కొల్లాపూర్ మండల పరిధిలోని ( ప్రభుత్వ / ప్రైవేటు పాఠశాల ల ) పి డి , పిఈటి తప్పనిసరిగా విధిగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్క ఈవెంట్లో పాల్గొనేటట్లు చేస్తూ, ఆటలను ఆడించవలసినదిగా కొల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి పి. ఇమ్మానుయేలు ఆదేశించారు.

## తల్లిదండ్రుల మందలింపుతో ఇంటి నుంచి వెళ్లిన ఇద్దరు చిన్నారులు

### సీసీ కెమెరాల సాయంతో

### తెల్లవారుజామునే సురక్షితంగా గుర్తింపు

### చిన్నారుల భద్రతే లక్ష్యంగా రాత్రంతా కొనసాగిన పోలీసు దర్యాప్తు




జీడిమెట్ల, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘటన తీవ్ర ఆందోళనకు దారి తీసింది. రాత్రి 12.30 గంటల ప్రాంతంలో నరేష్ అనే వ్యక్తి తన ఇద్దరు చిన్నారులు (ఒక అబ్బాయి, ఒక అమ్మాయి) కనిపించడం లేదని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఎలాంటి ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నరేష్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ రాత్రంతా అప్రమత్తంగా వ్యవహరించారు. చిన్నారుల కదలికలను గమనించి వారి ప్రయాణ మార్గాన్ని గుర్తించారు. పోలీసుల చాకచక్యమైన చర్యల ఫలితంగా సోమవారం తెల్లవారుజామున ఇద్దరు చిన్నారులను సురక్షితంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లలు క్షేమంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

అనంతరం సీఐ గడ్డం మల్లేష్ చేపట్టిన విచారణలో, చదువుపై శ్రద్ధ చూపడం లేదని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురైన చిన్నారులు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వెల్లడైంది. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు. చిన్నారులను మందలించే సమయంలో వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకుని, ప్రేమతో ఓర్పుగా మాట్లాడాలని సూచించారు.

చిన్న వయస్సులో పిల్లలు తప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కేసును వేగంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించిన ఎస్సై నాయుడు, కానిస్టేబుల్ నరేష్‌లను స్థానికులు, ఉన్నతాధికారులు అభినందించారు.

## భీమన్న జాతరకు హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 1 : నేరడిగొండ మండలంలోని పెద్ద బుగ్గారం గ్రామంలో ఆదివారం రోజున భీమన్న జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భక్తి మార్గంతో అన్ని సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద బుగ్గారం సర్పంచ్ కృష్ణ నాయక్. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సన్మానించారు. దీ=నా పార్టీ కార్యకర్తలు మండల నాయకులు, కార్యకర్తలు బీమన్నా దేవుడు పూజారి శేఖర్. సాయి మహారాజ్. దన్ను చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సోమేశ్వరం గ్రామంలో మద్యపానం నిషేధం

### గ్రామ సభలో తీర్మానించిన గ్రామ కమిటీ, గ్రామస్తులు.......

### ఆదర్శంగా నిలుస్తున్న సోమేశ్వరం గ్రామం......

బాన్సువాడ ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర). సోమేశ్వరం గ్రామంలో సోమవారం మద్యపానం నిషేధం అమలు చేసిన గ్రామస్తులు.

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం సోమేశ్వరం గ్రామం లో మద్యపాన నిషేధాన్ని గ్రామ పెద్దల సమక్షం లో గ్రామ అభివృద్ధి కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు. మద్యపానం సేవించి యువకులు రోడ్డు ప్రమాదలకు గురవుతున్నారు, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే విధంగా చర్యల్లో భాగం, గ్రామపెద్దల నిర్ణయం గ్రామం లో బెల్ట్ దుకాణాల లో మద్యం విక్రయాలు జరపకుండా తీర్మానించారు. ఎవరైనా గ్రామంలో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందించిన వ్యక్తికి వెయ్యి రూపాయలు జరిమానా విధించడం సమాచారం అందించిన వ్యక్తికి 5000 బహుమతి ప్రకటించినట్లు వారు అన్నారు.

మండలంలో ఆదర్శ గ్రామం గా సోమేశ్వరం....

బాన్సువాడ నియోజకవర్గం లోని ఆదర్శ గ్రామం గా సోమేశ్వరం గ్రామం నిలిచిందని పలువురు పేర్కొంటున్నారు. ఆ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని నియోజవర్గంలో మరికొన్ని గ్రామాలు పూర్తిగా



మద్యపాన నిషేధం అమలు పరిచే విధంగా గ్రామాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గ్రామాల్లో మద్యపానం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా వారి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నట్లు మహిళలు ఆవేదం వ్యక్తపరుస్తున్నారు. గతంలో దేశాయి మద్యపానం విక్రయించడం నిషేధించి ఆదర్శ గ్రామంగా నిలిచినప్పటికీ నేడు పక్కనే ఉన్న సోమేశ్వరం గ్రామం మద్యపాన నిషేధం విధించడం తో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్జీల పట్ల జిఆర్‌ఏలు భాధ్యతాయుతంగా స్పందించాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. .

పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ అధికారులు పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో శాఖ అధికారులు ప్రధాన భూమిక పోషించాలన్నారు.

అన్ని కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానం అమలు జరగాలి:జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ-ఆఫీస్ సిస్టమ్ ఆచరణలో ఉండగా అన్ని శాఖల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఇక మీదట అన్ని కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ ప్రక్రియ అమలు చేయాలన్నారు. ఇంకనూ ఆచరణలో లేని శాఖలు అందుకు సంబంధించిన కనీస మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చుకోవాలన్నారు.

అన్ని శాఖలు తప్పనిసరి గా డాక్యుమెంట్ అప్ లోడ్ చేయాలి అన్ని ప్రభుత్వకార్యాలయాల్లో అన్ని శాఖలు జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాలయాల వరకు అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్ ను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలను పారదర్శకంగా అన్ని శాఖల సమాచారాన్ని కింది నుండి పైస్థాయి అధికారులకు ఆన్ లైన్ లోనే తెలుసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నూతన ఎల్ఎల్ఎం టూల్ ను ఆవిష్కరించి నిర్వహణలోకి తీసుకురానున్నారు. అందుకుగాను జిల్లా స్థాయిలో ప్రతి శాఖ వారి పరిధిలోని డివిజన్, మండల, గ్రామ స్థాయిలో అన్ని కార్యకలాపాలకు సంబంధించిన డేటాను స్కాన్ డాక్యుమెంట్ రూపంలో భద్రపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఐసి ఆధ్వర్యంలో నిర్వహణలోకి రానున్న ఈ విధానం ద్వారా.. ఆన్ లైన్ లో కార్యాలయ కరస్పాండింగ్ విధానం మరింత పటిష్టంగా, పారదర్శకంగాసాగనుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.

1)ప్రొద్దుటూరు మండలం జోకే వీధి కి కు చెందిన షేక్ గౌసియా నాకు ఒంటరి మహిళా పింఛన్ మంజూరు. చేవలసిందిగా కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. 2) చెన్నూరు మండలం లక్ష్మి నగర్ కు చెందిన ఉల్లిపాయల లక్ష్మి దేవి వికలాంగుల పింఛన్ మంజూరు చేయవలసిందిగా సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. 3) పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామానికి చెందిన మాచుపల్లె వెంకటరమణ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయుదురని కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు 4) దువ్వూరు మండలం బయనపల్లె గ్రామానికి చెందిన గడ్డ రామకృష్ణ తనకు వికలాంగులశాఖ వారి నుండి బ్యాటరీ సైకిల్ ఇప్పించగలరని సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. 5)సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన కొమ్ము నల్లమ్మ మా తాతకు ఇద్దరు భార్యలు అందులో మా అమ్మ గజ్జల కుళ్లాయమ్మ నా పేరున ఇండ్లు రాయిచ్చినది కాని కొందరు ఆ స్థలాన్ని కబ్జా చేసారని సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఒ ఓబులమ్మ, డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి కో-ఆఫ్ రేటివ్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య, జిల్లా సర్వే మరియు భూమి రికార్డులు అధికారి శాంతరాజు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా ప్రభా బండ్ల ఊరేగింపు

పెన్ పహాడ్, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో భాగంగా సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కీర్తి ఎలమంచయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రభ బండ్ల ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. బండ్ల ఊరేగింపు చూడటానికి పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మంగళవారం రోజున రాష్ట్రస్థాయి కోలాట పోటీలు, సాయంత్రం డ్యాన్స్ బేబీ డ్యాన్స్, మిడిశాన మెట్ల శివరం గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ కలహాలతో పేట్

## బషీరాబాద్‌లో వివాహిత మహిళ మృతి



పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): మేడ్చల్ జిల్లాలోని శామీర్పేట్ మండలం, దేవరయంజాల్ గ్రామానికి చెందిన తేజవత్ బూబా (వయసు 36) అనే వివాహిత మహిళ, తన భర్త తేజవత్ శ్రీనుతో సంసార జీవితంలో ఎదురైన కుటుంబ కలహాలను దృష్టిలో ఉంచుకొని, 01-02-2026 సాయంత్రం 07:30 గంటలకు తన నివాస గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె నివాస స్థలం సేవలాల్ తండా, దేవరయంజాల్ గ్రామంలో ఉంది. కాగా ఈ ఘటనకు సంబంధించి, 02-02-2026 నాడు బాధితుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఆత్మహత్యకు కారణం కుటుంబంలో జరిగిన కలహాలు అని పోలీసులు నిర్ధారించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. అలాగే, సంఘటనకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, తగిన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## దుండిగల్ ఔటర్ రింగ్ రోడ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి --



విజన్ ఆంధ్ర, ఫిబ్రవరి 2: (విజన్ ఆంధ్ర); తేదీ 27-01-2026 సాయంత్రం సుమారు 6:00 గంటలకు, దుండిగల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్‌లోని రూపీబాబా దర్గా పక్కన ఒక వ్యక్తి స్పృహ కోల్పోయి ఉండడాన్ని స్థానికులు గమనించారు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు వారి సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతనిని పరిశీలించారు. అయితే ఆ వ్యక్తి భిక్షాటన చేస్తూ వస్తున్న క్రమంలో స్పృహ కోల్పోవడంతో అక్కడే పడిపోయి ఉన్నాడని గుర్తించారు. అతని వయసు సుమారు (50 )సం" గల ఆ వ్యక్తి గురించి చుట్టుపక్కల వారిని విచారించినప్పటికీ ఎలాంటి వివరాలు లభించలేదు. వెంటనే అతనిని చికిత్స నిమిత్తం గాంధీ హాస్పటల్ చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ 30-01-2026 ఉదయం మృతిచెందాడు. పోలీసుల పరిశీలనలో, అతని వంటిపై మెరూన్ రంగు, పసుపు లైన్ల గల ఫుల్ షర్ట్ మాత్రమే ఉండగా, ప్యాంటు ధరించలేదు తెలిపారు. మృతుడి ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరుతున్నారు.

# మున్సిపల్ బరిలో అశ్వినిశ్రీనివాస్

### 3 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా జోరుగా ప్రచారం

### 3వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 31 : రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది దీంతో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది. ఈ సందర్భంగా ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరపున చిదురాల అశ్విని శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు.మున్సిపల్ రాజకీయాల్లో అశ్వినిశ్రీనివాస్ తనదైన శైలిలో ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో అశ్వినికి మంచి పేరు ఆదరణ ఉండటంతోవార్డు సమస్యలపై అవగాహన ఉందన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడిందని, అశ్వినిశ్రీనివాస్ కు అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు వారి పయనం విజయపథంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అశ్వినిశ్రీనివాస్ కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

# దుండిగల్‌లో వృద్ధ మహిళ హత్య...

### ఇంట్లోనే సోఫాపై మృతదేహం

### ఒంటరిగా నివాసం ఉంటున్న 75 ఏళ్ల మహిళపై అనుమానాస్పద దాడి



దుండిగల్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్చి గాగ్లాపూర్‌లో సోమవారం సాయంత్రం ఓ వృద్ధ మహిళ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. 2.2.2026 రోజు సాయంత్రం 5.52 నిమిషాల సమయంలో చర్చి గాగ్లాపూర్‌కు చెందిన సయ్యద్ సలీం అనే వ్యక్తి 100 డయల్‌కు ఫోన్ చేసి, ఓ వృద్ధ మహిళ మృతదేహం ఇంట్లో ఉన్నట్లు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంటనే దుండిగల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించగా, ఓ ఇంట్లో సోఫాపై వృద్ధ మహిళ మృతదేహం పడి ఉన్నట్లు గుర్తించారు. ఆమె తలకు తీవ్ర గాయాలు ఉండటంతో పాటు, బలమైన కర్ర లేదా రాడ్డు వంటి వస్తువుతో దాడి చేసి హత్య చేసినట్లుగా ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతురాలిని చిన్నపాటి సుశీలమ్మగా గుర్తించారు. ఆమె భర్త పేరు రాయన్న కాగా, వయస్సు సుమారు 75 సంవత్సరాలు. సుశీలమ్మ ఒంటరిగా తన నివాసంలో ఉంటుండగా, ఆమెకు ముగ్గురు కుమారులు ఉండి వారు వేరే ప్రాంతాల్లో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. హత్యకు గల కారణాలు, బాధ్యులెవరో తెలుసుకునేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఆధారాలు సేకరించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# భౌరంపేట్‌లో ఘనంగా రేణుకా ఎల్లమ్మ మల్లన్న జాతరకు...

### పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు -

### ప్రజల ఆరోగ్యం, శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు



భౌరంపేట, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి మల్లన్న జాతర కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ జాతర కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంప్రదాయ జాతరలు మన భారతీయ సంస్కృతి, ఐక్యతకు ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ జీవన విధానాన్ని నిలబెట్టడంలో ఈ తరహా పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యస్.వి. సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, మహిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫామ్ అందజేసిన నిర్మల్ డీసీసీ అధ్యక్షులు,

నిర్మల్ :- నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్,జిల్లా ఇంచార్జీ టీపీసిసి డెలిగేట్ చంద్ర శేఖర్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు గారు సోమవారం బీ ఫామ్ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సర్వేల మేరకు అభ్యర్థులను ఖరారు చేయడం జరిగిందని, పార్టీ అభ్యర్థుల గెలుపుకై కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మెజారిటీ అభ్యర్థులను గెలిపించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డకు ఆశీర్వాదం వార్డు అభివృద్ధికి గుండె బలం

**-మూడవ వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి సాయిని పార్వతీ బస్వరాజ్**



జుక్కల్, జనవరి 02 ( విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పట్టణం అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని, తనను ఆశీర్వదించి మూడవ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని సాయిని పార్వతీ -బస్వరాజ్ ఓటర్లను అభ్యర్థించారు. బిచ్కుంద మున్సిపాలిటీలోని మూడవ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ప్రజా సేవకే ప్రాధాన్యత తాను కేవలం రాజకీయం చేయడానికి రాలేదని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని సాయిని పార్వతీ -బస్వరాజ్ స్పష్టంచేశారు. వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.ప్రజల సమస్యే నా బాధ్యత అన్ని పార్టీ ఏదైనా పర్వాలేదు వార్డు అభివృద్దే ముఖ్యం అన్నారు.

# కాళేశ్వరం--అన్నారం మీదుగా చెన్నూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలి.


మహాదేవపూర్ పిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నుంచి పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, అన్నారం మీదుగా చెన్నూరుకు ప్రతిరోజూ మూడు ట్రిప్పుల ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. ఈ మేరకు వారు మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలతను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం అత్యంత అవసరమైందని, విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత సానుకూలంగా స్పందిస్తూ, విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలుగుల సర్పంచి విజయలక్ష్మి, మద్దులపల్లి సర్పంచి సరిత, చంద్రుపల్లి సర్పంచి గురుసింగ బాపు, అన్నారం సర్పంచి ప్రభాకర్ పాల్గొన్నారు.



# అక్రమ కేసులపై బీఆర్ఎస్ ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటుంది

## బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి

వేములవాడ రూరల్ ఫిబ్రవరి 02 తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్య సాధింపు చేస్తుందని.. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేకనే సీఎం రేవంత్ వరుసగా నోటీసుల డ్రామా ఆడుతున్నారని వివేక్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వివేక్ ఖండించారు. తెలంగాణలో ప్రజాపాలన కాదు, నోటీసుల పాలన, డైవర్షన్ పాలన, కక్ష్య సాధింపు పాలన నడుస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్య సాధింపు చేస్తుందని ఆరోపించారు. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేకనే సీఎం రేవంత్ వరుసగా నోటీసుల డ్రామా ఆడుతున్నారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ వరుస స్కాంల నుంచి దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు ఇచ్చింది. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారు. కేసీఆర్ వెంట తెలంగాణ సమాజం అంతా ఉంది. మీ కేసులకు, నోటీసులకు భయపడేది లేదు.. అక్రమ కేసులపై ప్రజా క్షేత్రంలోనే బీఆర్ఎస్ తేల్చుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచక పాలనను తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధం అయ్యారని వివేక్ రెడ్డి పేర్కొన్నారు.



# బౌరంపేట్‌లో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి-మల్లన్న స్వామి కళ్యాణోత్సవం

## జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్‌లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, మల్లన్న స్వామి కళ్యాణోత్సవం జాతర కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ తల్లి మరియు మల్లన్న స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మా రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదవ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కూన రఘు, ప్రభాకర్ రెడ్డి, జైరాం తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కరీంనగర్ కార్పొరేషన్ లో అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

## 66 డివిజన్లకు సంబంధించిన జాబితాను రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ఆమోదం

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర)

కరీంనగర్ కార్పొరేషన్ లో తొలిసారిగా బీజేపీ అన్ని డివిజన్లలో అభ్యర్థులను బరిలో నిలుపుతుండడం విశేషం. గతంలో పట్టున్న ప్రాంతాలు, పోటీ చేసేందుకు ఆసక్తి చూపిన అభ్యర్థులకు అవకాశం ఇచ్చిన బీజేపీ దూకుడు పెంచింది, పరిమిత ప్రాంతాల్లోనే ఉనికిని చాటుకునే ప్రయత్నం చేసింది. అయితే ఈ సారి మాత్రం కరీంనగర్ బల్దియాలోని 66 డివిజన్లలోనూ అభ్యర్థులను బరిలో నిలుపుతుండడం గమనార్హం. ముఖ్యంగా ఈ సారి మైనార్టీలు కూడా ఎక్కువ మంది బీజేపీ తరుపున పోటీ చేసేందుకు ముందుకు రావడంతో వారిని కూడా పార్టీ అభ్యర్థులుగా ప్రకటించింది. గతంలో ఒకటి రెండు ప్రాంతాల్లో మాత్రమే మైనార్టీ అభ్యర్థులను బరిలో నిలపింది. కానీ ఈ సారి మాత్రం ఎక్కువ మందికి అవకాశం ఇవ్వడం విశేషం.

డివిజన్ల వారిగా బీజేపీ ప్రకటించిన వివరాలు ఇలా ఉన్నాయి.

డివిజన్ పేరు

1 బి అపర్ణ
2 కొలగాని శ్రీనివాస్
3 సాదినేని లావణ్య
4 భూపతి రవిందర్
5 చిందం హారిక
6 మేకల వెంకటేశ్
7 వి రమాదేవి
8 టి సంతోష్
9 బండారి గాయత్రి దేవి
10 దేశవేని శంకర్
11 పండుగ స్వప్న
12 చొప్పరి జయశ్రీ
13 రెడ్డవేన లావణ్య
14 గుంజేటి శివ కుమార్
15 సోమిరెడ్డి కరుణ
16 గీతా రాజేంద్రప్రసాద్
17 గుంటి రమ్య
18 వాసాల రమేష్
19 మూల రుక్మిణి
20 జాడి బాల్ రెడ్డి
21 కొండపల్లి సతీష్
22 బండ రమణారెడ్డి
23 పద్మ శివరాజ్
24 వొ. సత్యనారాయణ రెడ్డి
25 కట్కం లోకేష్
26 పుల్లెల్ల పవన్ కుమార్
27 టి నవ్యశ్రీ
28 కుర్ర రాజేశం
29 సోమిడి వేణు
30 నక్క సరిత సుభాషిణీ
31 ఎండీ ఫయాజుద్దీన్
32 ఎండీ ఇంత్యాజ్ అలీ
33 మాడిశెట్టి సరిత
34 ఎలగందుల నందకుమార్
35 సాదవేని సుజాత
36 తోట అనిల్
37 కోదూరి ఎపిపి చంద్ర
38 దేవసాని సరస్వతి
39 పసుపులేటి శివానందం
40 కాసర్ల లక్ష్మీ నరసవ్వ
41 వి రేణుక
42 యాదగిరి సునీల్ రావు
43 పొన్నం లక్ష్మీ
44 బండి తార
45 గడప విజయలక్ష్మీ
46 కోదూరి అఖిల్ గౌడ్
47 గాజ రమ
48 కర్ర పద్మ
49 ఎన్నం లక్ష్మీ
50 బోయినపల్లి ప్రవీణ్ రావ్
51 బండారి వేణు
52 నేదునూరి కనకలక్ష్మీ
53 కొంపల్లి స్వేత
54 గొట్టేముక్కల ఉమారాణి
55 గుగ్గిలపు మంజుల
56 తాటి ప్రభావతి
57 కొలిపాక రమ్య శ్రీ
58 సర్దార్ బల్బీర్ సింగ్
59 ఎండీ షమీ పర్వేజ్
60 టి శ్రీదేవి
61 సయ్యద్ రిజ్వాన్
62 పెద్దపల్లి శ్రీలేఖ
63 దేశ శిల్ప
64 గాదె శ్రీకళ
65 కమటం తిరుపతి
66 వంగల పవన్

## జాగ్రత్తలు.. అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యం

### సర్పంచ్ ధారావత్ కవిత రవీందర్



పెన్ పహాడ్, ఫిబ్రవరి 2( విజన్ ఆంధ్ర) : జాగ్రత్తలు అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని సర్పంచ్ ధారావత్ కవితా రవీందర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ తండా గ్రామంలో ఐ ఎం సి హైదరాబాద్ బృందం ద్వారా ధరావత్ నాగేందర్ ఆర్.ఎం.పి ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ దారావత్ కవిత రవీందర్, ఉప సర్పంచ్ బానోత్ శివకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం అనేది కేవలం వ్యాధులు లేకపోవడం మాత్రమే కాదు, అది ప్రతి ఒక్కరి హక్కు అని ఆయన పేర్కొన్నారు.ఆరోగ్యం మెరుగుపడితే జీవితం అన్ని కోణాల్లోనూ మెరుగుపడుతుందని,ఆరోగ్యవంతులైన పౌరులే ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు" అని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ బాలు నాయక్, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం



మల్లూర్, ఫిబ్రవరి 02 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన రామిడి మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ సోమవారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ వివిధ పార్టీల నాయకులు హాజరై మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, తాజా మాజీ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, పైడాకుల సమ్మయ్య, రావుల ఆంజనేయులు, గట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతర హుండీ లెక్కింపు

పెన్ పహాడ్, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని గాజుల మల్కాపురం సమ్మక్క-సారక్క వనదేవతల మహా జాతర హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. హుండీలను లెక్కించగా.. రూ. 3,40,296 ఆదాయం సమకూరింది అని దేవాలయ కమిటీ చైర్మన్ బండి మధుసూదన్ రెడ్డి తెలిపారు. అమ్మవార్లకు భక్తులు కానుకలుగా సమర్పించుకున్నారు.జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి వనదేవతలు సమ్మక్క-సారక్కలను దర్శించుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాతాల వెంకట్రాంరెడ్డి, ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం....

రుద్రంగి, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఇందిరా చౌక్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలభిషేకం చేశారు. సిట్ విచారణకు కేసిఆర్ కు నోటీసులు ఇవ్వడంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలభిషేకం చేశామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజంగా కేసీఆర్ ఎలాంటి తప్పు చేయకుంటే నిజాయితీగా సిటీ విచారణకు హాజరై నిర్దోషిగా బయటకు రావాలే కానీ ఇలా దిష్టిబొమ్మలు తగలబెట్టడం మూర్ఖత్వమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే ఇలా చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వానిపై బురదజల్లే పనులు చేయడం చాలా దురదృష్టకరమని, అదేవిధంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి అందుతున్నాయని, ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంతోషకరంగా ఉన్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేననీ, రాష్ట్రంలో టిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాలేవని, అదే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంతో పాటు సంక్షేమ పథకాలు అందజేస్తున్నమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని



తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సహకారం అందించాలి కానీ బురదజల్లే ప్రయత్నం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మినయ్య , గ్రామ సర్పంచ్ గండి నారాయణ ,ఉపసర్పంచ్ అభిలాష్ నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగా నర్సయ్య, పల్లి గంగాధర్, తరే మనోహర్, పుట్టకవు మహిపాల్, తరె లింగం, ఇప్ప మహేష్, పడాల శ్రీను, దాసరి గంగరాజాం , అక్కినపల్లి శ్రీను, గుగ్గిల వెంకటేష్, చేలకల శ్రీకాంత్ , ఎర్రం అరవింద్ , రాజలింగం, అంబటి శ్రీనివాస్, ధ్యవల రవి, దయ్యల శ్రీను, దరిపెల్లి మహేష్ ,పొన్నూరి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి చైర్ పర్సన్ స్థానం కైవసం చేసుకుంటాం

### బిబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్

మందమర్రి,ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల్లో క్యాతనపల్లి చైర్ పర్సన్ స్థానం కైవసం చేసుకుంటామని,బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జోస్యం చెప్పారు. సోమవారం మండల కేంద్రం లోని రామకృష్ణాపూర్ సిహెచ్ పి శివాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ ప్రత్యేక పూజలు నిర్వహించి,బిఆర్ఎస్,సీపీఐ పార్టీలు బి - జోన్ సెంటర్, 3,17,18,19వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బెదిరింపు రాజకీయాలతో అధికార పార్టీకి నష్టమే తప్ప లాభం కాదని అన్నారు. చేసిన అభివృద్ధి చూపించి ఓట్లు అడగాలే తప్ప, అభ్యర్థులకు, కార్యకర్తలకు ఫోన్లు చేసి బయటపెట్టడం కాదన్నారు. బీఆర్ఎస్,సీపీఐ పొత్తుతో క్యాతనపల్లి చైర్ పర్సన్ స్థానాన్ని కచ్చితంగా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్, సిపిఐ పోటీ చేసే స్థానాల్లో రెబెల్ అభ్యర్థుల పోటీ ఉండదని స్పష్టం చేశారు.ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజా రమేష్, బిఆర్ఎస్ పార్టీ క్యాతనపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ పల్లె భూమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,బిఆర్ఎస్,సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### -కేక్ కట్ చేసిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతగిరి మండల ఉపాధి హామీ పథకం ఏపీవో నూకబత్తినివెంకన్న.

అనంతగిరి, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 20వఆవిర్భావ దినోత్సవంవేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతగిరి మండల ఉపాధి హామీ పథకం ఏపీవో నూకబత్తిని వెంకన్న పాల్గొన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు కేక్ కట్ చేశారు.

ఈసందర్భంగా నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీ 2006 నఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలోని బండ్లమూడి గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా పేద ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 100 రోజుల



పనిదినాలను 125 రోజులు పనిదినాలు పెంచడం జరిగిందని అన్నారు. ఈ పథకానికి ఇప్పటిదాకా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును అలాగే కొనసాగించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య, మేట్లు కొల్లు సుబ్బారావు,గడ్డం వీరబాబు, బుర్రా వీరబాబు, గరిడేపల్లి కనకయ్య, బుర్రా ఉమ, బుర్రా చిలకమ్మ, బాదరబోయిన నాగేంద్ర, ఉపాధి హామీ పథకం కూలీలు గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డును అభివృద్ధి పథంలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా...

**- బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తలారి యాదయ్య**

**- బీ- ఫామ్ అందుకొని జోరుగా ప్రచారంలో గులాబీ శ్రేణులు**

చేవెళ్ల,ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధి 14వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా సోమవారం బీ–ఫామ్ స్వీకరించిన తలారి యాదయ్య అదే ఉత్సాహంతో వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ నాయకత్వంలో అమలైన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పే తనకు బలమని పేర్కొంటూ, అదే నమ్మకంతో ప్రజల ముందుకు వస్తున్నానని ఆయన తెలిపారు. గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ తిరుగుతూ నిర్వహించిన ప్రచారంలో గత పాలనలో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పేదలకు నివాస సదుపాయాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల అంశాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కొనసాగాలంటే స్థిరమైన, అనుభవజ్ఞులైన నాయకత్వం అవసరమని సూచిస్తూ, వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ స్థానిక సమస్యలను తెలుసుకున్న యాదయ్య, వార్డు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం మరింత బలంగా కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. 14వ వార్డును అభివృద్ధి పథంలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గులాబీ నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ పేరు తొలగించడం సిగ్గుచేటు

**- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై గరిడేపల్లిలో నిరసన**

**- పాత పేరునే కొనసాగించాలని డిమాండ్**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

విజన్ ఆంధ్ర గరిడేపల్లి సూర్యపేట డిస్ట్రిక్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త పేరు పెట్టడాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
మహాత్ముని పేరు తొలగించడం దారుణం అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును పథకానికి తొలగించి, 'జీ రామ్ జీ' ( జి రామ్- జి) గా మార్చడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వాలు జాతీయ నాయకులను గౌరవిస్తూ పథకాలకు వారి పేర్లు పెడితే, మోదీ ప్రభుత్వం ఆ పేర్లను తొలగించి తమకు నచ్చిన పేర్లు పెట్టుకుంటూ ఆనందపడుతోందని ధ్వజమెత్తారు. "పథకాలకు పేర్లు మార్చినంత మాత్రాన నాయకుల స్థాయి తగ్గదు, వారు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు" అని ఆయన స్పష్టం చేశారు. పథకాన్ని ఎత్తివేసే కుట్ర! వామపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంటులో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్రం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని వెంకటేశ్వర్లు ఆరోపించారు. పథకాన్ని ఎత్తివేయాలనే దురుద్దేశంతోనే పేరు మార్పు డ్రామాలు ఆడుతున్నారని, ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంటనే పాత పేరునే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.
పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, మండల కార్యవర్గ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ గోవిందు, చెవ్వ ఎంకన్న, షేక్ నబి సాహెబ్, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుంది

**-ఘనంగా గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి**

చిట్యాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర) : ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం నాడు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిట్యాల పట్టణంలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పున్న కైలాస్ నేతతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరము మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిట్యాల పట్టణ అభివృద్ధికి 15 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. పట్టణంలోని ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్నాము గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా చిట్యాల పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.రానున్న రోజుల్లో ప్రతి వార్డులో సీసీ రోడ్లు మురుగు కాలువల వ్యవస్థను నిర్మించి చిట్యాల పట్టణాన్ని అభివృద్ధి పొందడంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.మున్సిపల్ ఎన్నికలలో 12 వార్డులు గెలిపించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిస్తే అభివృద్ధి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ అన్ని రంగాలలో ముందు వరుసలో నిలబెడతానని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన గుత్తా యువసేన అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు అభినందించారు.తదనంతరము మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పట్టణంలోని ఎనిమిది పది వార్డులలో ప్రచారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న,పాటి మాధవరెడ్డి, జడల చిన్న మల్లయ్య,అద్దెల నర్సిరెడ్డి,శీలా సత్యనారాయణ,కౌన్సిలర్ అభ్యర్థులు జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్,కోనేటి ఎల్లయ్య,గుండె బోయిన శ్రీలక్ష్మి సైదులు యాదవ్,సిలువేరు శేఖర్, కుక్కల మోహన్,బొబ్బిలి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డికి గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం

అనంతగిరి, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మన్నెం నాగిరెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు లో మంగళవారం అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ చైర్మన్ పెందెంగంటి విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రంజాన్ రమేష్, కుదుముల వెంకటరామి రెడ్డి, టి. నాగరాజు, డాక్టర్ చల్ల నాగేశ్వరావు, బీ ఆర్ సోమ శేఖర్ రెడ్డి, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖ ప్రారంభోత్సవం

బాల్కొండ విజన్ ఆంధ్ర ( ఆర్. సి) ఫిబ్రవరి 02:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని రెంజర్ల మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖను సోమవారం రోజున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అమర రామ్మోహన రావు చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. రాధాకృష్ణన్ గారి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాఖ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్య నిర్వహణ అధికారి శ్రీ మహేశ్వర్ కోలేటి జ్యోతి ప్రజ్వలన చేసి శాఖను ప్రారంభించి,గ్రామ ప్రజలకు బ్యాంక్ సేవలు మరియు వివిధ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ శ్రీ సీహెచ్.వి. నర సింహారావు పాల్గొన్నారు.అలాగే శాఖ మేనేజర్ శ్రీ ఎన్. శ్రీకాంత్ క్యాషియర్ శ్రీ అవినాష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వలస కూలీల ప్రేమ జంటను ఒక్కటి చేసిన రైతులు.



నేలకొండపల్లి ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర) : మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లోని భూక్యా మోహన్‌రావు, భూక్యా లక్ష్మణ్ లు అనే రైతులకు మిర్చి తోటలో కాయలు వేరేందుకు ఓ ముఠా వస్తారు. ఇలా దాదాపు ఐదేళ్ల నుంచి గ్రామంకు వలస వచ్చి, 4 నెలలు పాటు గ్రామంలో మిర్చి తోటలో ఇతర పనులు చేసుకునేవారు. మిర్చి తో పాటు ఇతర పనులు చేసుకుని తిరిగి వారి సొంత గ్రామం కు వెళ్లారు. ఇలా వచ్చిన గుంపులో ఓ జంట ప్రేమలో పడ్డారు. పూల్సింగ్ (24), ఆశా (19) అనే ఇరువురు గత మూడేళ్ల గా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమను గుర్తించిన సదరు రైతు సోదరులు ఇరువర్గాల తల్లిదండ్రులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేసి ఒప్పించారు. వారి అంగీకరం తెలిపిన తరువాత ముఠా మొత్తం తో చర్చించి అన్ని తానై రైతు సోదరులు సోమవారం స్థానిక వీరన్న స్వామి దేవాలయం లో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. అందుకు అవసరమైన భోజనాలతో పాటు ఇతర ఖర్చులను సైతం రైతు సోదరులు భరించారు. అంతే కాదు... ఈ వివాహం కు గ్రామంలోని గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు. భాగం నరసింహారావు, మూడు శ్రీను తదితరులు పాల్గొని రైతు సోదరులను అభినందించారు.

# సుంకులమ్మ మెట్టు వీధిలో ఓట్లను అభ్యర్థిస్తున్న



**- సిపిఐ అభ్యర్థి అడ్వకేట్ రమేష్**

గద్వాల ఫిబ్రవరి 02(విజన్ ఆంధ్ర): గద్వాల పట్టణంలోని 30వ వార్డులో సిపిఐ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అడ్వకేట్ రమేష్ సుంకులమ్మ మెట్టు వీధిలో ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా సోమవారం సుంకులమ్మ మెట్టు వీధిలో కొత్త బస్టాండ్ సమీపంలో ప్రచారం నిర్వహించారు. వీధిలోని ముఖ్య నాయకులైన మాజీ కౌన్సిలర్ శ్రీ రాములు, జనార్ధన్,రాములు, జి,గోవిందు,బద్రి,వెంకటేశ్వరమ్మ, తదితరులను కలిసి సిపిఐ పార్టీనీ ఆదరించి కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని రమేష్ కోరారు. వార్డులో గత 30సంవత్సరాలుగా రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తినని, వార్డు సమస్యలపై పూర్తి అవగాహన గల వ్యక్తినని, ఓ మధ్య తరగతి కుటుంబములో పుట్టి, చిన్న నాటినుండి మీ అందరి మధ్య పెరిగిన నాకు మన మధ్య తరగతి జీవితాల సమస్యలను అర్థం చేసుకోగలనని వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో వుంటూ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తప్పక మన వీధి ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి గెలిపించాలని రమేష్ కోరారు.





ESTD : 1999

# విజన్ ఆంధ్ర


తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా


మంగళవారం, ఫిబ్రవరి 3 - 2026





# డ్యూటీకి నై.. సమ్మక్క జాతరకు సై..

- జాతరకు జై కొట్టిన సిబ్బంది
- వరంగల్ హెూమియో ఆస్పత్రిలో బాగోతం
-డైరెక్టర్ సీజ్ చేస్తే దొంగ చాటుగా తెరచిన వైనం..


2లో


### మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..!



-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

-అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి


2లో


### బీ ఫామ్ ..

# ఎవ్వరికీ..





- టికెట్ల కోసం అభ్యర్థుల కుస్తీ


3లో



- నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు

- సర్వే రిపోర్టుతో గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్టు

-పట్టు సాధించేందుకు బీఆర్ఎస్, బీజేపీ

# డ్యూటీకి నై.. సమ్మక్క జాతరకు సై..

జాతరకు 'డైకొట్టిన' సిబ్బంది!
వరంగల్ హోమియో ఆస్పత్రిలో బాగోతం
' డైరెక్టర్ సీజ్ చేస్తే..
దొంగచాటుగా తెరిచిన వైనం!




**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర) :** వైద్యో నారాయణో హరిః.. అన్న సూక్తిని వరంగల్ ఎంజీఎం ప్రాంగణంలోని ప్రభుత్వ హోమియో ఆసుపత్రి సిబ్బంది అక్షరాలా తుంగలో తొక్కారు. రోగుల ప్రాణాల కంటే మేడారం మొక్కులే ముఖ్యమనుకున్నారో ఏమో కానీ, ఆసుపత్రికి తాళం వేసి మరీ జాతర బాట పట్టారు. ఈ నిర్లక్ష్య పర్వంపై ఆయుష్ డైరెక్టర్ కొరడా ఝులిపించినా.. సిబ్బంది తీరు మాత్రం 'మా ఇష్టం' అన్నట్లుగా సాగడం గమనార్హం.

**నిర్లక్ష్యానికి 'సీజ్' షాక్!**

ప్రశాంతం మేదారం జాతర నందడి నెలకొన్న వేళ, బాధ్యత గల ప్రభుత్వ హోమియో ఆసుపత్రి సిబ్బంది సామూహికంగా విధులకు ఎగనామం పెట్టారు. సోమవారం ఆకస్మిక తనిఖీకి వచ్చిన ఆయుష్ డైరెక్టర్లకు ఆసుపత్రి గేటుకు వేలాడుతున్న తాళం చూసి మతిపోయింది. పనివేళల్లో ఆసుపత్రి మూసి ఉండటాన్ని తీవ్రంగా పరిగణించిన డైరెక్టర్, అక్కడికక్కడే ఆసుపత్రిని సీజ్ చేసి నివేదిక కోరారు.

**సీజ్ చేసిన తాళం.. చిటికెలో ఎలా తెరుచుకుంది?**


ఈ వ్యవహారంలో అసలు డ్రామా సోమవారం ఉదయం మొదలైంది. ఉన్నతాధికారి స్వయంగా సీజ్ చేసిన తాళాన్ని, సిబ్బంది ఏ అధికారంతో తెరిచారన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది. డైరెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సీజ్ చేసిన ఆసుపత్రిని సిబ్బంది యథేచ్ఛగా తెరిచి విధుల్లో చేరడంపై ఎంజీఎం పరిరక్షణ కమిటీ మండిపడుతోంది. "చట్టబద్ధంగా వేసిన తాళాన్ని తీసే హక్కు వీరికి ఎవరిచ్చారు? ఇదంతా ఉన్నతాధికారుల కళ్లుగప్పి చేస్తున్న మాయాజాలమేనా?" అని కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చూడాలి








**వరంగల్ జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వన్నాల జన్మదిన వేడుకలు!



**వరంగల్ /వర్ధన్నపేట ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర):** భారతీ జనతా పార్టీ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,అఖిల భారతీయ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు,చేనేత జాతీయ బోర్డు మెంబర్ వన్నాల శ్రీరాములు 81 వ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు రాష్ట్ర వేదిక చైర్మన్,విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ జాతీయ కౌన్సిల్ ఫార్మర్ మెంబర్,ధీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేతలు శాలువ కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు లెక్కకుమించి జరుపుకోవాలని కూరపాటి,వేముల లు ఆకాంక్షించారు.

## ముల్కనూర్ సమ్మక్క-సారలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**వరంగల్ ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో నిర్వహించిన సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవారి హుండీ లెక్కింపు పూర్తయింది. హుండీ ద్వారా మొత్తం రూ.8,67,296 ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకోవడంతో హుండీ ఆదాయం గణనీయంగా నమోదైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, ఉపసర్పంచ్ కానగోని మమత బాలకృష్ణ, ఈవో పి. కిషన్ రావు, డివిజనల్ ఇన్స్పెక్టర్ డి అనిల్, కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఆదరి రవీందర్, మాదుగుల గోపి, జక్కుల మల్లికార్జున జక్కుల అనిల్, వార్డు సభ్యులు మాదుగుల అశోక్, గుడికందుల బాలరాజు శ్రీధర్, రాజు పాల్గొన్నారు.



# బి ఫామ్ ..ఎవరికి.?

టికెట్ల కోసం అభ్యర్థుల కుస్తీ
నేతల చుట్టూ ఆశావాహుల ప్రదక్షిణలు.
సర్వే రిపోర్ట్ తో గెలుపు గుర్రాలకే టికెట్లు కాంగ్రెస్
పట్టు సాధించేందుకు బిఆర్ఎస్, బిజెపి వ్యూహాలు.

**వర్ధన్నపేట ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలు 2026 నామినేషన్ ప్రక్రియ శుక్రవారంతో ముగియగా, ఇప్పుడు పోటీదారుల దృష్టి అంతా బి ఫామ్ పొందడం పైనే కేంద్రీకృతమైంది. నామినేషన్ వేషం కానీ పార్టీ టికెట్ దక్కితే గెలుపు సాధ్యం అయినట్టే అనే భావనతో ఆశవాహులు నేతల చుట్టూ తిరుగుతూ కుస్తీలు పడుతున్నారు. ఒకే వార్డులో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ముగ్గురు, నలుగురు వరకు నామినేషన్లు దాకాలు కావడంతో అసలు టికెట్ ఎవరికీ దక్కుతుందని అంశంపై ఉత్కంఠ నేలకోంది. బి ఫామ్ వచ్చేవరకు టెన్షన్ తప్పదని అభ్యర్థులు చెబుతున్నారు. నేతల వద్ద హామీలు పొందే వరకు అడుగులో అడుగులు వేస్తూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

## సర్వే రిపోర్ట్ తో గెలుపు గుర్రాలకే టికెట్లు కాంగ్రెస్

ప్రధాన పార్టీలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో బలం అంచనా వేసేందుకు సర్వేలు చేయించాయి. గెలుపు అవకాశాలు ఉన్నవారికి టికెట్లు ఇస్తామని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి లు ప్రకటించాయి. రాష్ట్రస్థాయి నేతలు ఈ నివేదికలను పరిశీలిస్తూ అభ్యర్థుల ఎంపికలో తుది నిర్ణయాలకు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల కు కేవలం మూడు రోజుల గడువు మాత్రమే ఉండడంతో చాలామంది బీఫాములు లేకుండానే నామినేషన్లు




వేశారు. బి ఫారాలు సమర్పించినందుకు మరో గడువు ఉండడంతో ఈలోపు నేతలను మచ్చిక చేసుకుని టికెట్ సాధించాలని అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

### మున్సిపాలిటీ గెలుపు ధీమా కు కాంగ్రెస్ వ్యూహాలకు ప్రతి వ్యూహాలు సిద్ధం చేస్తూన్న ఎమ్మెల్యే..

వర్ధన్నపేట మున్సిపాలిటీ లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ వ్యూహాలకు ప్రతి వ్యూహాలు సిద్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వర్గ పోరును చల్లార్చి ఐక్యతతో గెలవాలని నేతలకు సూచిస్తున్నారు.

# గోశాలపై ఆరోపణలు అవాస్తవాలు

## గోవిందరాజుల స్వామి ఆలయ అనువంశిక అర్చకులు



మాట్లాడుతున్న గోవిందరాజుల స్వామి ఆలయ స్థానాచార్యులు వరయోగుల వేణుమాధవ్ శర్మ

**వరంగల్, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ నగరంలోని ప్రసిద్ధ శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానానికి సంబంధించి, ఇటీవల గోశాల అంశం పై జరుగుతున్న అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలు, పూజా కైంకర్యాల నిర్వహణకు కలుగుతున్న ఆటంకాలపై దేవాలయ అనువంశిక అర్చకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానానికి సంబంధించిన ఎటువంటి గోశాల ఇప్పటివరకు ఎండోమెంట్ రికార్డులలో నమోదు కాలేదన్నారు. ఎండోమెంట్ శాఖ సూచనలు, సలహాలు మరియు వారి ఆమోదంతో, దేవాలయ కార్యనిర్వాహణాధికారి అనుమతి మార్గదర్శకత్వంలో దాత పల్లం నాగరాజు తన స్వంత నిధులతో గోశాల నిర్మాణం చేయించారని తెలిపారు. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు గోశాల నిర్మాణానికి సంబంధించి ఆసత్య ప్రచారాలు చేస్తూ, వార్తపత్రికల ద్వారా నిరాధార ఆరోపణలను ప్రచారం చేస్తూ, మీడియాను కూడా తప్పు దోవపట్టిస్తూ దేవాలయ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన ప్రచారాలు అర్చకుల , హిందూ భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నారని అన్నారు

దేవాలయ అభివృద్ధిని సహించలేని కొంతమంది వ్యక్తులు, ఉత్సవమూర్తుల వద్ద ఉన్న శ్రీ గోవిందాద్రి గోశాలను, ఆలయ అర్చకులు సమిష్టిగా ఏర్పాటు చేశారని, అలాగే ఒక ప్రైవేటు గోశాలను దేవాలయ గోశాలగా చిత్రీకరిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఆ గోశాల నిర్వహణకు సంబంధించిన స్థలం వివాదాస్పదమైనదన్న విషయం అందరికీ తెలిసినదేనని, అర్చకుల సమ్మతితో శ్రీ గోవిందాద్రి గోశాలను (ప్రైవేటు గోశాల) ఏర్పాటు చేసారన్న ప్రచారన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని గోవిందరాజులస్వామి ఆలయ అనువంశక అర్చకులు తెలిపారు. నూతన కమిటి ద్వారా పూజా కైంకర్యాలను నక్రమంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, వరయోగుల శ్రీనివాస్ , వరయోగుల ప్రసాద్ గారు, దేవాలయ తాళాలను తమ వద్ద ఉంచుకొని పూజా కైంకర్యాల నిర్వహణకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రతీ శనివారము శాస్త్రోక్తంగా నిర్వహించవలసిన అభిషేక కార్యక్రమాలను కూడా అడ్డుకుంటున్న పరిసితి నెలకొన్నదని, ఈ విషయమై భక్తులు ప్రశ్నించినప్పుడు, "మా ఇష్టనుసారమే కార్యక్రమాలు నిర్వహిస్తాము" అని సమాధానం ఇవ్వడం భక్తులు మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# శీలం నాగరాజు దంపతులను సన్మానించిన ఏనుగల్లు మజీద్ కమిటీసభ్యులు



**పర్వతగిరి ఫిబ్రవరి02 ( విజన్ ఆంధ్ర) :** పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో మజీద్ వద్ద 62000 ఖర్చుతో సిమెంట్ తో గచ్చు చేపించిన శీలం నాగరాజు దంపతులకు ఏనుగల్ గ్రామ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో పులామాల వేసి శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగల్ మజీద్ కమిటీ మరియు మత పెద్దలు, ఏనుగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్ , పిఎసిఎస్ మాజీ చైర్మన్ గంధం బాలరాజు , ఆత్మ డైరెక్టర్ బుక్క కుమారస్వామి మాజీ ఉప సర్పంచ్ గుండారపు సతీష్ రావు , వార్డు సభ్యులు నల్లపు రంజిత్ , రావుల రాధిక లింగాస్వామి , సృజన సంతోష్ , సీనియర్ నాయకులు తక్కపల్లి సంపత్ రావు ,మొద్దు సుధాకర్ , కొత్తపల్లి నాగరాజు , ఆరి గెల రామకృష్ణ , ఎర్రబెల్లి సురేందర్ రావు , వక్కల రాజు ,గౌరారపు రాజు , చిర్ర మహేందర్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర) :** బాధ్యతాయుతం గా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ కమిషనరేట్ లో వివిధ విభాగాల్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వేణుగోపా ల్ రెడ్డి, రాజేందర్, పర్వీన్ లు సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశా రు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అప్పగించిన పనులను సమర్థవంతంగా పనిచేస్తూ బాధితులకు న్యాయం చేయాలని సీపీ పేర్కొన్నారు.

## వరంగల్ రేడియో గ్రాఫర్స్ యూనియన్ క్యాలెండర్



### ఆవిష్కరించిన.... ఇనుగాల

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర) :** ఉమ్మడి వరంగల్ రేడియో గ్రాఫర్స్ యూనియన్ క్యాలెండర్ స్టిక్కర్ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ రెడ్డి ఆవిష్కరించారు., వెంకట్రామ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రవేట్ ఎంప్లాయిస్ రేడియో గ్రాఫర్ కు ఎలాంటి సమస్య వచ్చిన మీకు వెన్నంటి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరికెల సుమన్ ఉపాధ్యక్షులు కోశాధికారులు మీడియా ఇన్చార్జి , ఎల్తూరి రాజు, వెంకటేష్, సునీల్, పూర్ణచందర్, శివ, కరుణాకర్, రాజు, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ




**వర్ధన్నపేట ఫిబ్రవరి 02 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట మున్సిపల్ రెండోవ సాధారణ ఎన్నికల సందర్భంగా సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వర్ధన్నపేటలోని 11 వ వార్డు లో బీజేపీ వార్డ్ అభ్యర్థి పెద్దూరి రాజకుమార్ లతో స్థానిక శివాలయం లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇంటింటి ప్రచారం కార్యక్రమం లో పాల్గొన్నారు.వారితో పాటు ప్రచారంలో మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి గుజ్జుల సత్యనారాయణ , మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ , రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మహేందర్ గారు, జిల్లా నాయకులు మహేందర్ పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేట 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తరపున ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు ఇంటింటి ప్రచారం





**వర్ధన్నపేట.ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట మున్సిపాలిటీ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి తరపున వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్థానిక వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. వార్డు పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి, వాటన్నింటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రూ.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. అలాగే అమృత్ స్కీమ్ కింద రూ.34 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు, 100 పడకల ఆస్పత్రికి రూ.34 కోట్లు, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఆకేరు వాగు మరమ్మత్తులకు రూ.65 లక్షలు, బంజారా భవన్కు రూ.2 కోట్లు, సబ్ జైలుకు 10 ఎకరాల స్థలం, మినీ స్టేడియం, మున్సిఫ్ కోర్టు మంజూరు చేయించడం ద్వారా వర్ధన్నపేటను అభివృద్ధి పథంలో ముందుకుతీసుకువెళ్తున్నామని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూజారి సురేష్ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోతు సింగిలాల్తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమాల్ పురంలో ఈ జీ ఎస్ ద్వారా నర్సరీ ప్రారంభించిన సర్పంచ్ మాజీజున్ను కనుకయ్య యాదవ్



**వరంగల్, /పర్వతగిరి, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో నూతనంగా ఈ సంవత్సరానికి నర్సరీ ఏర్పాటు చేసి సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ జీ ఎస్ ద్వారా పెంచిన పూల మరియు పల్ల మొక్కలు, ఇంటివద్ద పెంచుకుని పచ్చదనం పరిశుభ్రత కాపాడడంలో గ్రామ ప్రజలు తమ వంతు బాధ్యతగా భావించాలని, వర్షాకాలంలో ప్రతీ ఇంటికీ మొక్కలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి కేతమ్మ, కార్యదర్శి పీ అనిత, రెండవ వార్డు సభ్యులు నాయక రాజేందర్, ఐదవ వార్డు కారింగుల నర్సయ్య, ఆరవ వార్డు కడవెండి జయమ్మ, ఏడవ వార్డు సభ్యులు చామంతుల మౌనిక, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులు అర్పించిన టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వర్ధన్నపేట ఫిబ్రవరి 2 విజన్ ఆంధ్ర ): వర్ధన్నపేట మండలలి కేంద్రంలో బండవుతాపురం గ్రామంలో దామెర బుచ్చయ్య మరణించగా సోమవారం మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో నందనం సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్ రావు , మాజీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి బుచ్చి రెడ్డి, సీఈఓ కే. సంపత్ తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ కాకతీయుల వారసత్వ కట్టడాల పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎంపీ డా. కడియం కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర) :** వరంగల్ లోని కాకతీయుల కాలంనాటి చారిత్రక కట్టడాల సంరక్షణ, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. కాకతీయుల కాలంనాటి అమూల్య వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కాపాడేందుకు, వరంగల్ పర్యాటకాభివృద్ధికి దోహదపడేందుకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని ఎంపీ కోరారు.

## బిర్రు యాకయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట, ఫిబ్రవరి02 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండల పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ నల్లబెల్లి గ్రామానికి చెందిన యం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ తండ్రి కీ. శే. బిర్రు యాకయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా నిర్వహించిన జ్ఞాపకార్థ కూడికలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నెంబర్ యాకయ్య అకాల మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన స్మారకార్థంగా విగ్రహం ఏర్పాటుచేయదలచుకుంటే, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మహేందర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోతు సింగిలాల్, కాంటెస్ట్ సర్పంచ్ బిర్రు మౌనిక--రాజు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## స్వతంత్ర బరిలోనూ ప్రజలే బలం..
## విజయమే లక్ష్యం!



**వర్ధన్నపేట ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట పట్టణంలోని 9వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆరెల్లి సుమలత నాగార్జున సోమవారం ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభం నుంచే ప్రజల నుండి విశేష ఆదరణ లభించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందిన సుమలత నాగార్జున, మున్సిపాలిటీ ఏర్పాటు కంటే ముందే మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు. గత ఎన్నికల్లో వార్డు సభ్యురాలిగా పోటీ చేసి, కొద్దిపాటి తేడాతో ఓటమి పాలైనా, వెనుకడుగు వేయకుండా గత పదేళ్లుగా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందారు. ఈసారి ఏ పార్టీ నుండి బీ–ఫారం రాకపోయినా, ప్రజల మీద నమ్మకంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. గత అనుభవం, ప్రజల మద్దతే తన విజయానికి పునాది అని ఆమె ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు రంగంలోకి దిగకముందే ప్రచారానికి శ్రీకారం చుట్టిన సుమలతకు, ఇంటింటా సానుకూల స్పందన లభిస్తుండటం గమనార్హం. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ లో ఉపాధి కార్మికులకు కుచ్చుటోపి

### గ్రామీణ కార్మికుల పొట్టగొట్టడం దుర్మార్గం.
### బడ్జెట్ సవరించి నిధులను పెంచాలి
### బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**పర్వతగిరి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) :** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి పార్లమెంటులో ప్రవేశ
పెట్టిన బడ్జెట్ గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీలకు కుచ్చుటోపి పెట్టిందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వి బి -జి రామ్ జి చట్టాన్నితెచ్చిసంవత్సరంలో 125 రోజులు పనులు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు మూడు లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా 95 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించడం తో దేశవ్యాప్తంగాకోట్లాదిమంది కూలీలకు పనులు ఎలా కలిగిస్తారని ప్రశ్నించారు. కొత్త చట్టం అమలులోకి వచ్చేవరకు నరేగాను కొనసాగించడానికి పెండింగ్ పనులు పూర్తయ్యేదానికి 30 వేల కోట్లు ప్రతిపాదించిన అవి పాత బకాయిలకే సరిపోయే పరిస్థితి లేదన్నారు. నరేగా చట్టం వలన కూలీలకు తమ స్వగ్రామాలలో పనులు దొరికి వలసలకు పోవడం ఆగిందని,ప్రజల కొనుగోలు శక్తి ,కూలీల ఆత్మగౌరవం పెరిగిందన్నారు. పేదల పొట్టలు కొట్టేచట్టాన్ని రద్దుచేసి,నరేగా ను పునరుద్ధరించి రూ.మూడు లక్షల కోట్లు కేటాయించనిచో శ్రమజీవుల పోరాటాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## డ్రైన్ లలో చెత్త వేయకుండా చూడాలి

### మేయర్ గుండు సుధారాణి

### బట్టల బజార్ బీట్ బజార్ తో పాటు 29 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో సందర్శన.

**వరంగల్ టౌన్. ఫిబ్రవరి02(విజన్ ఆంధ్ర):** డ్రైన్ లలో చెత్త వేయకుండా చూడాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. సోమ వారం బీట్ బజార్, బట్టల బజార్ తో పాటు మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రామన్న పేటలో మేయర్ క్షేత్రస్థాయిలో సందర్శించి రోడ్లు, డ్రైన్ ల స్థితిగతులను పరిశీలించారు ఈ సందర్భం గా మేయర్ రోడ్డు పనులను, డ్రైన్ ల నిర్వహణ తీరు తో పాటు కమర్షియల్ చెత్త సేకరణ తీరు ను అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ప్రతి రోజు రెండు సార్లు ఖచ్చితం గా కమర్షియల్ చెత్త ను సేకరించేలా చూడా లని, దుకాణదారులు రోడ్డు పై చెత్త ను వేస్తే పెనాల్టీ లు విధించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవికుమార్ డి ఈ మొజామిల్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గో ల్కొండ శ్రీను ఏ ఈ లు హరికుమార్ సౌజన్య పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ లో కాషాయం జెండాను ఎగరవేస్తాం

### వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు శ్రీ కొండేటి శ్రీధర్




**వర్ధన్నపేట, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) :** వర్ధన్నపేట మండల కేంద్రం బిజెపి కార్యాలయంలో మున్సిపల్ ఎలక్షన్ సంబంధించి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఘంట రవికుమార్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట లో అధికారం లోకి రావడం ఖాయం వర్ధన్నపేట మున్సిపాలిటీ లో కాషాయం జెండాను ఎగరవేస్తాం. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తివంతంగా మరియు శక్తివంతన లేకుండా పనిచేయాలి, గడపగడపకు తిరిగి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజేయాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వైఫల్యాలను, మోసలను ప్రజలకు స్పష్టంగా వివరించాలి, కష్టపడి పక్క ప్రణాళికతో క్షేత్రస్థాయిలో ముందుండి నడపాలని పార్టీ కార్యకర్తలను కోరారు, అట్టడుగు స్థాయి నుంచి భూత్ స్థాయి వరకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గతానికి మించిన ఉత్సాహంతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు చేరవేయాలని సూచించారు,అనంతరం పోటీ చేసే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమానికి అతిథు లుగా విచ్చేసిన వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వనాల శ్రీరాములు ,మాజీ శాసన సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ,మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వర్ రావు,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ , కన్వీనర్, కో కన్వీనర్ లు ముత్తిరెడ్డి కేశవరెడ్డి , మళ్ళది తిరుపతి రెడ్డి , మం డల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ,వర్ధన్నపేట ఎన్నికల ప్రభారీ గుజ్జుల సత్యనారాయణ,ఎన్నికల కన్వీనర్ మైస రాము,మున్సిపల్ ఎన్నికల ప్రభారీ జిల్లా కార్యదర్శి రాయపురంకుమారస్వామి, మాజీ వైస్ జడ్పీ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,డా వన్నాల వెంకటరమణ, మహేందర్ రెడ్డి, గద్దం మహేందర్, పొన్నగోటి వెంకట్రావు, ఎంపీ అనిల్, కొండేటి బాబు, నాయిని నరేందర్,కె.వి రంజన్, కర్క సోమిరెడ్డి, నిమ్మాని సోమేశ్వరరావు,వార్డు సభ్యులుపాల్గొన్నారు.